స్థాపితము 1926 రిజిస్టర్ నెం. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 15 • సంచిక 183 • హైదరాబాద్ సోమవారం 16-7-1962 • 4 పేజీలు 7 నయాపైసలు

101687

మరికొంత దూరం చైనాసేనల ఉపసంహరణ

న్యూఢిల్లీ, జూలై 15

లడాక్‌లోని గాల్వాన్ లోయ గస్తీ కేంద్రాన్ని చుట్టుముట్టి ఉన్న చైనా సైనికులు నిన్న ఉపసంహరించుకున్న 200 గజాలకన్న మరి దూరంగా నేడు ఉపసంహరించు కున్నారని అధికార ప్రతినిధి ఒకరన్నారు. ఎంత దూరానికి ఆ సైనికులు వెళ్లిపోయారో ఆయన చెప్పనిరాకరించారు. ఈ ఉపసంహరణతో భారత గస్తీ కేంద్రంవద్ద పరిస్థితి చాలా సుకరమైనదని ఆయన అన్నారు కూడా.

వర్షాకాలమునకు కొత్త స్టైల్
ప్లాస్టిక్ మరియు ఆర్టు
రెయిన్ కోట్లు
వేడేకొనండి:
అగ్బర్ బ్రదర్స్
క్లాత్ మర్చంట్స్
అబిడ్స్ రోడ్, హైదరాబాద్ ఫోన్ 5

సుశిక్షిత పాలకుల్ని సిద్ధపరచుటే పంచాయతీ రాజ్యలక్ష్యం

రాష్ట్రపతి- ప్రధాని కాగల శక్తి ప్రతిబాలునిలో బాలికలో నిక్షిప్తం

'నెహ్రూతర్వాత ఎవరు' అని ప్రశ్నించేవారికి శ్రీనెహ్రూజవాబు

బెంగుళూరు, జూలై 15

"భారతదేశంలోని ప్రతిబాలుడు, ప్రతిబాలిక కూడా రాష్ట్రపతిగా ప్రధానిగా కాదగిన సమర్థులే. పనిలేనివారంతా "నెహ్రూ తర్వాతఎవరు" అని ప్రశ్నిస్తుంటారు. వారికి నా జవాబుఒక్కటే. బాగా కళ్లువిప్పి చుట్టుచూడండి. నెహ్రూ తర్వాత దేశసారథ్యానికి సుశిక్షితులవుతున్న వేలాది లక్షలాది ప్రజలు కనిపిస్తారు. పంచాయతీరాజ్యంద్వారా పార్లమెంటేరియన్లే తయారు కావడం కాదు, ప్రధానుల్ని తయారు చేసేందుకు ఉద్దేశించిన పథకమిదే" అని భారతప్రధాని శ్రీ నెహ్రూ యీసాయంత్రం ఉద్ఘాటించారు.

శ్రీ నెహ్రూ లాల్‌బాగ్‌లోని గ్లాస్ హౌస్‌లో మైసూరు ప్రదేశ్ పంచాయతీ రాజ్య సదస్సు రెండవ సమావేశాన్ని యీ సాయంత్రం ప్రారంభిస్తూ వైస్రాయిలు గవర్నర్లు ఉండే బ్రిటిష్ రాజ్యపద్ధతికి రాజులు మహారాజులు నవాబులు పాలనకో మన ప్రజలు పాటుపడ్డారనీ యీవాడు దేశానికి చక్రవర్తులు నుకుటధారులూ అక్కరలేదనీ అన్నారు.

ఈ సదస్సు ఆనంతరం వ్యవసాయశ్రీ నెహ్రూ కారులో 25 మైళ్ళదూరానగల నందిదుర్గానికు వెళ్లారు. రెండు రోజులక్కడ గడిపి [illegible] తిరిగివస్తారు. ఆ పాయంత్రం బెంగుళూరు [illegible] రేవన్ పారవస్థానంలో [illegible] శ్రీ నెహ్రూ మరువాడు హైదరాబాద్ వెళ్లారు.

సమర్థులైన సుశిక్షితుల ఆవశ్యకత

భారతదేశం ఏ లక్ష్యాలై ప్రగమిస్తున్నదో స్పష్టంగా నిర్ధారణతో వాలంటూ శ్రీ నెహ్రూ ఏదేశ సాధించాలన్నా శిక్షితులు కాని వారివల్ల లాభంలేదు కాంట్రాక్టు దేశానికి సమర్థులైన పరిపాలకులు, ఇంజనీర్లు, మంచి శాస్త్రజ్ఞులు, మంచి [illegible] అవసరమని టైమ్స్ టెక్నాలజీలమీద ఆధారపడిన ఆధునాతన ప్రపంచ పోరణులను అవగాహన చేసుకోగలిగే సమస్యల్ని పరిష్కరించుకుంటూ ప్రగతి సాధించలేమని శాబ్దిక వందలు వేలు లక్షలాది ప్రజలనుసుశిక్షితుల్ని చేయాలని వివరించారు.

దేశంలో ప్రతివారూ ప్రధానులు కాజాలరు. అంతమంది ప్రధాన మంత్రులు కూడా అనవసరం. కాని ప్రధానులకన్న ప్రధానమైన పనులు చేసే ఇతరులున్నారు. వైస్రాయి దేశస్థాయిని పెంచగలడు, ఇంజనీరు గొప్ప విజయాలు సాధిస్తాడు, డాక్టరు రోగాల్ని పారద్రోలుతాడు, రైతు లక్షల మందికి తిండి నందిస్తాడు. వీరందరూ వారి వారి రంగాలలో మహిళితులైతే వారి సుందరకోటిదేశ పాలనకు ప్రధానులుగా మంత్రులుగా తయారు కావచ్చు అని ప్రధాని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

ఆయన డా॥ రాజేంద్రప్రసాద్, డా॥ రాధాకృష్ణలను ఉదాహరణలుగా పేర్కొంటూ మొదటి వ్యక్తి బిహార్‌లో ఒక సాధారణ రైతుగా జన్మించి సామర్థ్యంవల్ల దేశానికి వల్ల రాష్ట్రపతి [illegible] అయ్యారనీ రెండో వ్యక్తి కూడా సామర్థ్యం త్యాగాలవల్ల ప్రపంచ ఖ్యాతి కలిగిందనీ యీవాడు రాష్ట్రపతి [illegible] ఉన్నారనీ [illegible] దేశంలో ఎందరో రాజేంద్ర ప్రసాద్‌లు రాధాకృష్ణలు ఉంటారని [illegible] విశ్వసిస్తున్నానని అన్నారు.

సుస్థిర ప్రజాస్వామ్యం

మంచి విద్య, [illegible] పరిస్థితులు, అన్నిటికీ మించి [illegible] లోను శిక్షణలిస్తే [illegible] పడవలందుకోవడానికి ప్రజలు సంసిద్ధులుకాగలరని ప్రధాని ప్రస్తావించారు. మన వారికి యీశిక్షణ గరపితే నిజమైన సుస్థిరమైన శాశ్వతమైన ప్రజాస్వామ్యాన్ని మనం స్థాపించుకోగలుగుతాం. ప్రజాస్వామ్యం డా॥ ప్రసాద్ మీద, డా॥ రాధాకృష్ణమీద, నెహ్రూ మీద మరొకరిమీద ఆధారపడిఉండదు. ప్రతివారూ రాష్ట్రపతి, ప్రధానిగాగల పక్షాన కలిగిఉండే 40కోట్ల ప్రజలమీదనే ప్రజాస్వామ్యం ఆధారపడి ఉంటుంది అని శ్రీ నెహ్రూ ఉద్ఘాటించారు.

ఇరవయ్యేళ్ళు మూసి తెరిచేలోగా ఇంద్రజాలంవలె జరిగిపోయేది కాదు. ఇందుకు ఎంతో కృషి అవసరమని శ్రీ నెహ్రూ హెచ్చరించారు.

ఈ సందర్భంగా ప్రచురించిన పావనీర్‌ను శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఆవిష్కరించారు. మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప అధ్యక్షత వహించారు.

మహబూబ్‌నగర్ డి.సి.సి. కార్యదర్శిత్వం

అధ్యక్షుని ప్రకటనపై శ్రీ రంగదాస్ జవాబు

మహబూబ్‌నగర్, జూలై 15

మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రంగదాస్ నేడొక ప్రకటనలో తనను కార్యదర్శి పదవినుండి తొలగించినట్లు అధ్యక్షుడు కేవిన ప్రకటనపట్ల ఆశ్చర్యం వెల్లడించారు. డి.సి.సి. ప్రధాన కార్యదర్శిని తొలగించే అధికారం అధ్యక్షునికిలేదని పార్టీ అభిప్రాయాన్ని అవమార్గంపట్టించే ఉద్దేశంతో నేవిన ప్రకటన అని తాగా తాను డి.సి.సి. ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతానని యీ విషయం ఎ.ఐ.సి.సి. దృష్టికి తేలిందనీ శ్రీ రంగదాస్ తెలిపారు.

గోవాలో మద్యనిషేధం

అహ్మదాబాద్, జూలై 15

గోవాలో మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టే విషయమై కాంగ్రెసు కార్యవర్గం ఆలోచించగలదని కాంగ్రెసు ప్రధానకార్యదర్శి కె. కె. షా తెలిపారు.

మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టడంలోను ముఖ్యంగా గోవాలో ప్రవేశపెట్టడములోను ఇబ్బందులున్నాయని శ్రీ షా మాచించారు.

చైనాదళాలు వెనకకు తగ్గినందుకు శ్రీ నెహ్రూ హర్షం

తంకూర్, జూలై 15

గాల్వన్ లోయలోని భారత చౌకీని చుట్టుముట్టిన చైనాదళాలు వెనకకు తగ్గినందున ప్రధాని శ్రీ నెహ్రూ హర్షం వెలిబుచ్చుతూ చైనా సైన్యం పూర్తిగా ఉపసంహరింపబడగలదను ఆశాభావాన్ని ప్రకటించారు.

భారత-చైనా సరిహద్దుపై కాజా పరిస్థితులను గూర్చి తెలియజేయాల్సిందిగా విలేకరులు శ్రీ నెహ్రూను కోరగా హిమాలయాల్లోని సరిహద్దు చౌకీలు చాలా యెత్తయిన ప్రాంతాల్లో వున్నందున వాటి రక్షణ చాలా దుష్కరమైనదనియని మిక్కిలి ధైర్యసాహసాలు, మనోనిబ్బరంగలవ్యక్తులు మాత్రమే రక్షణ కవచమని పరిస్థితులను రక్షిస్తున్న భారత సైనికులు వరసగా యెన్నో యిబ్బందికర పరిస్థితులను దాటుకొంటూ ధైర్యసాహసాలు ప్రదర్శిస్తున్నారని ఆయన అన్నారు-

"చైనీయులతో మనం ఘర్షణ పడాలని కోరుటలేదు- కనుకనే గాల్వన్ చౌకీలోని మన సైనికులు మరి ఆదేశాలనునుసరించి కాల్పులకు దిగలేదు- చైనా సైనికులు కొంత వరకు వెనకకు తగ్గుట హర్షదాయకమే- వారువూర్తిగా ఉపసంహరించుకుంటారని నేను ఆశిస్తున్నాను" అన్నారు శ్రీ నెహ్రూ-

అంతకుముందు ఒకలిఖితపూర్వక ప్రకటనిస్తూ సరిహద్దు పరిస్థితి ప్రస్తావించి మన సైనికులు ప్రదర్శించిన ధైర్యసాహసాలను ప్రస్తావించారు-

హిమాలయాల్లో 16,17 వేల అడుగుల యెత్తున మన సరిహద్దులను మన సైనికులు రక్షిస్తున్నారు- వారు యెన్నో యిబ్బందుల నెదుర్కొంటూ భారతదేశాన్ని రక్షిస్తున్నారు- దక్షిణంలోగాని, ఉత్తరంలోగాని యెచ్చటైనా మాతృభూమిని పరిరక్షించుకోవాల్సియుంది- మాతృభూమిని రక్షించుకోలేని ప్రజలకు తిరిగిలేస్తోయిందని కోవాల్సిందేనని నెహ్రూ అన్నారు.

ప్రపంచ కళ్యాణమునకు ఆధ్యాత్మిక పునరుద్దీపన

ఏకైక మార్గమనిమాజీరాష్ట్రపతి శ్రీ రాజేంద్రప్రసాద్ ఉద్ఘాటన

హైదరాబాద్, జూలై 15

నేటి సాయంత్రం ఆంధ్రప్రదేశ్ యూత్ వెల్‌ఫేర్ ఫ్రంట్ ప్రముఖులతో "లేక్ వ్యూ గెస్టుహౌస్"లో మాజీ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుచూ నేటి ప్రపంచ అశాంతి నివారించుటకు మానవ జీవితంలో ఆధ్యాత్మ విప్లవాభివృద్ధి ప్రధానము చేయుచున్న ఆధ్యాత్మిక శక్తి సంపన్నత ప్రబలంగా వ్యాప్తం కావాలని ఉద్ఘాటించారు. భారతదేశం ఎప్పుడో సరాయుధీకరణ నవలంబించి యుండేది కాని సరిహద్దులలో తరచు శత్రువుల చర్యలవలన అనుసరించుటకు ప్రతిబంధకముగ ఉన్నదని శ్రీ ప్రసాద్ వెల్లడించారు- మహాత్మాగాంధి ఉపదేశించిన ప్రేమ, అహింసలు పరిపూర్ణతతో ప్రజలమనస్సులలో అలముకొన్నవాడు ప్రపంచ కళ్యాణము దానంతట అదే చేకూరగలదని తెలిపారు.

యూత్ వెల్‌ఫేర్ ఫ్రంట్ అధ్యక్షులు శ్రీ కె. యం. ఖాన్, సభ్యులు శ్రీ గులాంహుస్సేన్, శ్రీ రజ్వీ, శ్రీ రహీం, శ్రీ వాజిద్ ఖాన్, శాసన మండలి సభ్యులు శ్రీ యం.యం. హాష్మీ, రాష్ట్ర జాతీయ సమైక్యతా, ఆధ్యాత్మిక పునరుజ్జీవన కాంగ్రెస్ ఆసోసియేట్ కార్యదర్శి శ్రీ వి.వి. రావు కృష్ణారావుప్రభృతులు శ్రీ ప్రసాద్‌ను సందర్శించారు.

(ప్ర. వి)

హిందీ నేర్చుకొనుట జాతీయైక్యతకు నిదర్శనం

తుంకూర్, జూలై 15

రాష్ట్రభాషలతోపాటు భారతీయులందరు హిందీని నేర్చుకోవాలని శ్రీ నెహ్రూ కోరారు- హిందీనినేర్చుకోవాలనిరృంధమేమీలేకున్నా దానిని నేర్చుకొనుట జాతీయ సమైక్యతకు నిదర్శనమని ఆయన అన్నారు-

శ్రీ నెహ్రూ నేడిచట హిందీ పరీక్షలుతీర్చుకొన్నవారికి సర్టిఫికెట్లు వంచుతూ మైసూరులో [illegible] మంది హిందీ వ్యవసిస్తున్నందుకు హర్షం వెలిబుచ్చారు- హిందీ, రాష్ట్రభాషలతోపాటు యితర ప్రాంతీయ భాషలను నేర్చుకోవాలని నెహ్రూ కోరారు-

పాకిస్తాన్ ఆహార మంత్రికి వ్యతిరేకంగా ప్రదర్శనలు

లాఠీఛార్జిలో 100 మందికి గాయాలు

ఢాకా, జూలై 15

పాకిస్తాన్ ఆహార శాఖా మంత్రి ఫజ్లర్ కాదర్ చౌధరికి వ్యతిరేకంగా చిట్టగాంగ్‌లో జరిగిన ప్రదర్శనల్ని నిరోధించడానికి పోలీసులు రెండుసార్లు లాఠీఛార్జీ జరుపగా వందమందికి పైగా గాయపడ్డారు- ఫజ్లర్ కాదర్ నిన్న ఇక్కడికి వచ్చాడు- కేంద్ర మంత్రిగా చేరిన విమ్మట స్వస్థలానికి కాదు రావడం ఇదే మొదటిసారి-

ప్రదర్శకులు రైలు స్టేషన్ వద్దచేరి "ఫజ్లర్ కాదర్ వెళ్ళిపో" అను నినాదాలుగల ప్లకార్డులు ప్రదర్శించి అతనిపై కుళ్ళిన కోడిగ్రుడ్లు విసిరారు. ఈ ప్రదర్శకులలో కూడా రెండు వర్గాలున్నాయనీ వారిలో వారు కూడా కలహించుకున్నారనీ తెలుపబడుతున్నది- మంత్రి బహిరంగసభలో ప్రసంగిస్తుండగా గంటన్నరసేపు గందరగోళ పరిస్థితి వర్ధిల్లింది. పోలీసులు లాఠీఛార్జిచేశారు.

సాంకేతిక శాస్త్రీయ రంగాలలో అభివృద్ధి

ఆసియా దేశాలకు అవసరమని ప్రధాని నెహ్రూ

బెంగుళూరు, జూలై 15

ఆధునిక సాంకేతిక శాస్త్రీయ విద్యల భాగా గ్రహించినచే ఆసియా దేశాలు అభివృద్ధిని పూరించుకొనగలవని ప్రధాని నెహ్రూ తెలిపారు.

ప్రధాని నెహ్రూ ఇక్కడ డాక్టర్ విశ్వేశ్వరయ్య పారిశ్రామిక సాంకేతిక మ్యూజియమ్‌కు ప్రారంభోత్సవం చేశారు

ఆసియా దేశాలు శాస్త్రీయ సాంకేతిక రంగాలలో అభివృద్ధిని సాధించుకొనడానికి తమ వ్యక్తిత్వాన్ని ప్రత్యేకతలను వదలుకోవలసిన అవసరం లేదని ఆధునిక ప్రపంచాన్ని అర్థంచేసుకొనని దేశాలు వెనుకబడటం తప్పదని అన్నారు శ్రీ నెహ్రూ-

సంగారెడ్డి విద్యార్థుల సమ్మె విరమణ

హైస్కూలుకు కొందరు టీచర్ల ఏర్పాటు

(మా విలేఖరి)

సంగారెడ్డి, జూలై 15

సంగారెడ్డి బహుళార్థ సాధకోన్నత పాఠశాలలో టీచర్లకొంత కారణంగా ఐదురోజులనుండి సాగుతున్న సమ్మెను విద్యార్థులు విరమించారు- సోమవారం నుండి తరగతులకు హాజరు కావాల్సిందిగా విద్యార్థి సంఘ కార్యదర్శి శ్రీ భూమయ్య నేడొక ప్రకటన చేశారు.

మెదక్ జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ కాగారెడ్డిని విద్యార్థులు కలుసగా తాము టీచర్ల నియమకాలపట్ల పూర్తి శ్రద్ధ తీసుకొనున్నట్లు ఆయన హామీ యిచ్చారు- శ్రీ కాగారెడ్డి హామీపై విద్యార్థులు సమ్మె విరమణకు నిర్ణయించారు.

జిల్లా పరిషత్తు హైస్కూలుకు నిన్న నే ఐదుగురు టీచర్లువచ్చి చేరారనీ మరికొందరు మరో రెండుమూడు దినాలలో రాగలరని తెలుస్తున్నది.

మధ్యప్రదేశ్ కాంగ్రెసు వ్యవహారాలు

పరిశీలనకు సర్దార్ స్వర్ణసింగు 17 న రాక

భోపాల్, జూలై 15

మధ్యప్రదేశ్ కాంగ్రెసు వ్యవహారాల్ని స్వయంగా పరిశీలించే నిమిత్తము కేంద్ర రైల్వేల మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ జూలై 17న భోపాల్ వస్తున్నట్లు వర్తమానం చేరింది.

మధ్యప్రదేశ్ వ్యవహారాల పరిశీలనకు కాంగ్రెసు హైకమాండు సర్దార్ స్వర్ణసింగును పంపిస్తున్నది. ఆయన తన నివేదికను జూలై 19న ఢిల్లీలో సమావేశం కాగల 7గురు సభ్యులుగల క్రమశిక్షణ వ్యవహారాల ఉపసంఘానికి అందజేస్తారు. ఆ విమ్మట డా॥ రామకృష్ణరావు నివేదికాంశాలపై ఉపసంఘం తుది నిర్ణయాలు గైకొంటుంది.

కేరళ మిశ్రమ మంత్రి వర్గం

కొనసాగాల్సిందేనని పి. ఎస్. పి జాతీయ కార్యవర్గం ఆదేశాల కూడా

బొంబాయి, జూలై 15

దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకుగాను మిశ్రమ ప్రభుత్వాన్ని కొనసాగించాల్సిందిగా కేరళ పి ఎస్. పి. యూనిట్‌ను నేడు ప్రజాసోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం ఆదేశించింది.

పి-ఎస్-పి- జాతీయ కార్యవర్గం నేడు తుదిరోజు సమావేశంలో ఒక తీర్మానంచేస్తూ కేరళలో ప్రస్తుతప్రభుత్వం ప్రజల ఆకాంక్ష-నిర్ణయాలప్రకారం ఏర్పడిదనేనని ప్రస్తుతం కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ తరిశాస్త్రీయమైన కార్యతల్ని నిర్వహించడానికి మిశ్రమ మంత్రివర్గంకొనసాగవలసిందేనని స్పష్టపరిచింది-

పి- ఎస్- పి- కార్యవర్గం నేడు మొత్తం రి తీర్మానాలు చేసింది-

ఒక తీర్మానంలో ఇండియా-పాకిస్తాన్ సంబంధాలపట్ల తీవ్రాందోళన వ్యక్తపరుచబడింది- ఇండియాను ఏకాకిచేసే అపకారం తలపెట్టడానికి పాకిస్తాన్ కృతనిశ్చయమైఉన్నట్లు తోస్తున్నదని ఆ తీర్మానంలో తెలుపబడింది- జమ్మూకాశ్మీర్ సమితిలో కాశ్మీర్ సమస్యకు తిరిగి ప్రాణప్రతిష్ఠ చేయడం, నైజాంతో ఎన్నడూలేని కలుపు గోలుతనానికి దిగడం పాకిస్తాన్ దురాక్రమణ ధోరణికి కొత్త నిదర్శనాలని పి-ఎస్-పి- కార్యవర్గం తీర్మానంలో పేర్కొన్నది-

పాకిస్తాన్‌లో మైనార్టీలపట్ల అమలు జరుపబడుతున్న తీవ్రాపచారాల్ని వాటి పరిణామాల్ని ప్రస్తావిస్తూ మరో తీర్మానంలో భారత ప్రభుత్వం పాకిస్తాన్ నుండి వచ్చి ఇండియాలో తలదాచుకోదలిచిన వారికి అనువుగా నిర్బంధాల్ని ఎత్తివేయాలని పి-ఎస్-పి-కార్యవర్గం కోరింది-

ప్రభుత్వం పన్నులు విధిస్తున్నందున దేశంలో ఆర్థిక అసమానత్వం పెరిగిపోతున్నదని మరో తీర్మానంలో ఆందోళన వ్యక్తం చేయబడింది. పన్నులకు తగిన నివృత్తిలో మాత్రమే ధరలు పెరుగుతున్న వాదనను పి-ఎస్-పి-కార్యవర్గం నిరాకరించింది- ఈవాడు దేశంలో ఉన్న దిఅమ్ముకంచారుల మార్కెటుగాని కొనుగోలుదారుల మార్కెటు కాదని పేర్కొనబడింది-

మూడో ప్రణాళికలోని ప్రాధాన్యతలు అనుకున్నట్లు పాగిపోనందున అనేక పరిశ్రమలు దెబ్బ తిన్నాయనీ దీనితో సామాన్యజన భరించలేనంతగాధరలు పెరిగాయనీ కూడా వ్యక్తపరుచబడింది.

విదేశీమారక ద్రవ్య పరిస్థితిపట్ల ఆందోళన చూపుతూ కూడా మరో తీర్మానం శాసించబడింది- విదేశాలు ఇచ్చిన వరపతి సహాయాన్ని సరిగా వినియోగించుకోక పోవడం కూడా యీ పరిస్థితికి కారణమని పేర్కొనబడింది-

ఔన్ ఔల్లాపై 3 సార్లు హత్యాప్రయత్నం?

బెహరాన్, జూలై 15

అల్జీరియా శాస్త్రీయ ప్రభుత్వంలోని తిరుగుబాటు వాయకుడు ఉప ప్రధాని అగు మహ్మద్ ఔన్ ఔల్లా యిప్పటికిమూడుసార్లు హత్యాప్రయత్నాలనుండి తప్పించుకున్నట్లు తిరుగుబాటువర్గపుమంత్రి మహ్మద్ ఖాదర్ నేడుఅన్నాడు- ఫెడ్డాప్రభుత్వం తమ ప్రతిపాదనల్ని త్రోసివుచ్చితే తాము బలప్రయోగానికి దిగవలసి వస్తుందని కూడా లతడు ఒక పత్రికకు ఇంటర్వ్యూఇస్తూ పేర్కొంటాడు-

పాలిటెక్నిక్‌లలో సిలబస్ సవరింపు

కేంద్ర మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం సూచన

రాయపూర్, జూలై 15

కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం గిత నాయంత్రం దుర్గ్ వద్ద మధ్యప్రదేశ్ ప్రభుత్వం స్థాపించిన పాలిటెక్నిక్ సంస్థకు ప్రారంభోత్సవం జరిపారు. ఈ పాలిటెక్నిక్‌కు 15 లక్షల ఖర్చుతో ఏర్పాటుచేశారు.

టెక్నికల్ - ఇంజనీరింగ్ పాఠ్యప్రణాళికల్ని సవరించాలనీ యంత్రాలకు సంబంధించిన పాఠ్య సిలబస్ తొలగించి ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాల దృష్ట్యా కొత్త పాఠ్య భాగాలేర్పాటు చేయాలని శ్రీ సుబ్రహ్మణ్యం సూచించారు.

పశ్చిమ ఇథియన్ వివాదంపై చర్చలు

సోమవారం కొనసాగుతాయని డచ్ ప్రతినిధి వెల్లడి

వాషింగ్టన్, జూలై 15

పశ్చిమ ఇథియన్ వివాదముపై నెదర్లాండ్సు- ఇండొనేషియాలమధ్య ప్రాథమిక చర్చలు సోమవారము కొనసాగుతాయని గతరాత్రి డచ్ అధికారవర్గ ప్రతినిధి వెల్లడించారు.

గత గురువారము ప్రారంభమైన డచ్-ఇండొనేషియా చర్చలు శుక్ర, శనివారాలందు జరిగిన వివిధ ప్రతిష్టంభన యేర్పడిందని సోమవారము చర్చలు కొనసాగవని ఒక అమెరికా వార్తాసంస్థ ప్రకటించిన వార్త తప్పు అభిప్రాయాన్ని కలిగించినందుకు తన దేశము మిక్కిలి విచారిస్తున్నదని డచ్ కార్యాలయ ప్రతినిధి ఒకరు అన్నారు-

జాతీయ బొగ్గు అభివృద్ధి కార్పొరేషన్

వికేంద్రీకరణకు ప్రభుత్వ సంకల్పం

నాగపూర్, జూలై 15

బొగ్గుఉత్పత్తిని నిలువ చేయడాన్ని పంపకాన్ని సమర్థంగానిర్వర్తించుటకై జాతీయ బొగ్గు అభివృద్ధి కార్పొరేషన్ మరియు బొగ్గుబోర్డు పరిపాలనా వ్యవస్థను వికేంద్రీకరించడానికి బొగ్గు కంట్రోలర్ల అధికారాల పునర్ నిర్ణయించడానికి భారతప్రభుత్వం ఆలోచిస్తున్నదని కేంద్ర గనులు ఇంధనాల శాఖలమంత్రి శ్రీ కె.డి. మాలవీయ యిక్కడ సూచించారు.

మధ్యప్రదేశ్‌లోని చిన్న ద్వారా సమీపంలోగల పెంచ్ కన్హన్ బొగ్గు గనుల పరిశీలించి శ్రీ మాలవీయ నాగపూర్‌కు వచ్చారు. బొగ్గు ఉత్పత్తికి సంబంధించినంతవరకు కేంద్ర ప్రభుత్వ పరిధిలో జాతీయ బొగ్గు అభివృద్ధి కార్పొరేషన్ పూర్తి అధికారాన్ని కలిగి ఉన్నదని ఇది చాలా గురుతరమైన బాధ్యత కావున దీని పనిని వికేంద్రీకృతం చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని మాలవీయ తెలిపారు. ప్రభుత్వం బొగ్గురంగాల నిర్ణయ విధానాన్ని గూడా సవరించదలుస్తున్నదని బొగ్గుగనుల యజమానుల సమస్యలగూడా ప్రభుత్వంఎరిగేఉన్నదని వీరన్నారు.

రేడియోలో హార్మోనియం వాడకం

నిషేధాన్ని తొలగింపజేయడానికి కృషిచేస్తానని డా॥ గోపాలరెడ్డి

పూనా, జూలై 15

ఆలిండియా రేడియో సంగీత కార్యక్రమాల్లో హార్మోనియమ్‌ను వాడరాదన్న నిషేధాన్ని తొలగించేందుకు తాను తీవ్రంగా కృషిచేస్తానని కేంద్ర సమాచార ప్రసారశాఖామంత్రి డా॥ వి. గోపాలరెడ్డి నేడిక్కడ పేర్కొన్నారు.

ఆయన గౌరవార్థం ఇక్కడజరిగిన విందువందర్భంగా మాట్లాడుతూ శ్రీ గోపాలరెడ్డి యీవాగ్దానమిచ్చారు.

స్థానిక సంగీత కళాకారుడు డా॥ వి. ఎస్. పలాల్కర్ హార్మోనియం సోలో కచేరీ కావించారు. ఆలిండియా రేడియో కార్యక్రమాల్లో హార్మోనియం వాడకంపైగల నిషేధాన్ని తొలగించాలని ఆయన మంత్రిని కోరారు.

మద్రాసు ప్రభుత్వ ,గాల రిజర్వేషన్ పద్ధతి

న్ని మార్పులతో ఆంధ్రలోఅమలు

కవుతున్నదని ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాదు, జులై 14

త్వ ఉద్యోగాల కేటాయింపు నమ్మడి మద్రాసురాష్ట్రములో లోకి వచ్చిందం, దానిని కొన్ని పులుచేసి యిక్కడ అమలు పరు జరుగుతోందని రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి మొన్న రోజున్నత్తరాల సమయము శ్రీ జి. రామారావు ప్రశ్నకు సమాధానంలో పేర్కొన్నారు శాస్త్రీయ ఉద్యోగ నియామకాలకు కూడా యీ నియామకం వర్తింప జేయబడినదని ఆయన చెప్పారు. గత జనవరి 1 వ తేదీ నడుచాత ప్రభుత్వానికి చెందిన అయా శాఖలలో గెజిటెడ్ అధికార పదవులకు నియమితులయిన హరిజన తరివర వెనుకబడిన తరగతులకు సంబంధించిన ఉద్యోగుల సంఖ్యా వివరాలు (శాస్త్రీయంగా నియమితులయినవారు కూడ) తెలుపవలసిందని ప్రభుత్వ శాఖలను కోరటం జరిగిందని ఆ సమాచారం అందగానే సభకు సమర్పించబడుతుందని ముఖ్య మంత్రి వివరించారు.

ఎగుమతుల వ్యాపారాన్ని ప్రోత్సహించి తద్వారా దాని అభివృద్ధికి దోహదము చేయుటకు రాష్ట్రములో ఎక్సుపోర్టు ప్రమోషన్ కమిటీనొకదానిని యేర్పాటు చేయటము జరిగిందని ముఖ్యమంత్రి ఒక ప్రశ్నకు జవాబు చెప్పారు ఈ కమిటీలో పరిశ్రమల శాఖ కార్యదర్శి, వ్యవసాయ శాఖ డైరెక్టరు, పరిశ్రమలు వాణిజ్యం సమాచారము, పౌరసంబంధాలు, గమలు, కాయాలజీ శాఖలకు చెందిన అధికారులు సహకార సంస్థల రిజిస్ట్రార్ సభ్యులుగావున్నారని ఆయన తెలియచేస్తూ యీ కమిటీ యింతవరకు చేసిన కృషిని తెలిపే ఒక నోట్‌ను సభకు అందచేశారు.

మ్యారిన్ డీసెల్ ఇంజన్ల ఉత్పత్తి కర్మాగారం

పబ్లిక్ రంగంలో సముద్ర యానానికి ఉపయోగపడే డీసెల్ ఇంజన్‌ల ఉత్పత్తి కర్మాగారం విశాఖపట్నంలో వెలకొల్పాలని అమధ్య స్థం చేకరణను కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించిందని ఈ వ్యవహారం ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నదని కేంద్రంమంచి దీనికి సంబంధించిన అధికార వర్తమానమింకా రాలేదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డి శ్రీ పి. వి. రమణ ప్రశ్నకు జవాబిచ్చారు.

రాష్ట్రంలోని ఆస్పత్రుల రిజార్డుల దృష్ట్యా పోలియో వ్యాధి సోకిన 1110 మంది రోగులను ఆస్పత్రులలో చేర్చటము జరిగిందని వారిలో 1009 మందికి వ్యాధినయమయిందని ఆరోగ్యమంత్రి శ్రీ వై. శివరామప్రసాద్ శ్రీ రాతి గోపాల నాయుడు ప్రశ్నకు జవాబు చెప్పారు

1961-62 లో రాష్ట్రంలో యే ప్రాంతమందయినా ప్లేగు వ్యాధి సోకినదా అని సభ్యుడడిగి నప్రశ్నకు ఆరోగ్యమంత్రి లేదని సమాధానము యిచ్చారు.

హైదరాబాద్ నిజాంబాద్ నగరాలలో ఐస్సులు అగేచోట్ల ఉన్న పేవ్‌మెంట్లను, ఐస్సు ప్రయాణీకుల విశ్రాంతి శాలలను తదితర పబ్లిక్ స్థలాలను కుష్టురోగులు ఉపయోగించుకుంటున్న సంగతి ప్రభుత్వానికి తెలుసునని ఆయన శ్రీ రాజమల్లు ప్రశ్నకు యిచ్చిన సమాధానంలో వెల్లడించారు

జంటనగరాలకు దూరముగాకుష్టురోగులకు ఒక ఆశ్రయంనిర్మించాలన్న ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలోఉన్నదని ఆరోగ్యమంత్రి చెప్పారు.

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు మౌలాలీలో కుష్టురోగుల ఆశ్రయం ఒకటి నిర్వహించబడుతున్నదని దీనిలోని పడకలసంఖ్య 450 కి పెంపుచేసే ఆలోచన కలదని ఆయన వివరించారు. మౌలాలీలోని కుష్టురోగుల గృహములో ఉన్నవారి సంఖ్య యెక్కువగా ఉన్నందున అది సరిపోవటం లేదని శ్రీమతి రోజా మిస్త్రీ ప్రశ్నకు ఆరోగ్యమంత్రివిదులు చెప్పారు.

మూడవ పంచవర్ష ప్రణాళిక కాలములో లఘు పరిశ్రమల వద్దు క్రింద పారిశ్రామిక ప్రగతిని సాధించుటకై నిర్దేశించిన అభివృద్ధి పథకాల అమలుకు 570 లక్షల రూపాయలు ప్రత్యేకించబడినాయని రాష్ట్ర లఘు పరిశ్రమల మంత్రి డా॥ ఎంఎస్. లక్ష్మీ నరసయ్య శ్రీ రాజగోపాల నాయుడుకు తెలియచేశారు.

లఘు పరిశ్రమల కొరకు రు. 350 లక్షలు, పారిశ్రామిక శ్రేణులకు 220 లక్షల రూపాయలు కేటాయించబడినాయని అయన వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ అధ్వర్యాన లోహాయి, ఢిల్లీ నగరాలలో సేల్స్ డిస్ట్రిబ్యూషన్ డిపోలు నిర్వహించబడుచున్నాయని 1961-62 లో లోహాయి, ఢిల్లీ డిపోలలో రు 4 వందలు, 7 వందల విలువ కలిగిన వస్తువులు విక్రయింపబడినాయని రాష్ట్రమంత్రి డా॥ ఎంఎస్. లక్ష్మీనరసయ్య వివరించారు.

సంస్థను తిరిగి తనకు స్వాధీనము చేయవలసిందని రాష్ట్రప్రభుత్వము కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తుందని ఆయన తెలియ చేశారు.

ఆంధ్రా పేపర్ మిల్స్

రాజమండ్రిలోని ఆంధ్రా పేపర్ మిల్స్‌కు సంబంధించిన 1961-62 సంవత్సరపు లెక్కలు తయారవుతున్నాయని ఆయన చెప్పారు. 1962-63 రాష్ట్ర బడ్జెట్‌లో ప్రణాళిక ఖర్చు వద్దు క్రింద రూ 49,48,100లు కేటాయించబడ్డాయని మిల్లు విస్తరణపథకం అమలుకు రూ 1,19,63,000లు ప్రత్యేకించబడ్డాయని ప్రభుత్వానికి యీ సంస్థలో ఎక్కువ వేర్లు ఉన్నాయని మిగతావి పబ్లిక్‌కు వదలబడ్డాయని ప్రాన్సులో తయారైన కొత్తయంత్రం దేనికి ఖరీదు చేయబడిందని ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి వివరించారు.

పబ్లిక్ పాఠశాలలలో యోగ్యతా స్కాలర్ షిప్పులు

హైదరాబాద్, జులై 15

భారత, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల యోగ్యతాస్కాలర్ షిప్పులను పొందడానికై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వవిద్యాశాఖ డైరెక్టరుచే దరఖాస్తులు కోరబడుతున్నాయి. ఈ స్కాలర్ షిప్పులను 1-1-1962 తేదీవాటికి తొమ్మిది సంవత్సరాలనిండి 12 సంవత్సరాలు మించకుండా పబ్లిక్ రెసిడెన్షియల్ పాఠశాలలలో చదువుతున్న యోగ్యతగల విద్యార్థులకు (బాల బాలికలు), ఇస్తారు భారత ప్రభుత్వము ఇచ్చే ఈ స్కాలర్ షిప్పులకు తోడుగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వముకూడా అర్హతగల విద్యార్థులకు స్కాలర్ షిప్పులనిస్తుంది. ఈ స్కాలర్ షిప్పులు యీరాష్ట్రములోనివారై హైదరాబాద్ పబ్లిక్ పాఠశాలలలో, చిత్తూరు జిల్లాలోని ఋషివేలీ పాఠశాలలలో చదివేవారికి భారతప్రభుత్వ స్కాలర్ షిప్పుల నిబంధనల ననుసరించి ఈ స్కాలర్ షిప్పులనిస్తారు ఋషివేలీ పాఠశాలకు రాష్ట్ర ప్రభుత్వ యోగ్యతా స్కాలర్ షిప్పులకు ముడింటినిస్తారు. ఇందులోఒకటి షెడ్యూలు కులాలు, షెడ్యూలు జాతులు, ఇతర వెనుకబడిన కులాల వారికి ఇస్తారు. హైదరాబాద్ పబ్లిక్ పాఠశాలకేర్పే స్కాలర్ షిప్పులలో ఒకదానిని షెడ్యూలు కులాలు, షెడ్యూలు జాతులు ఇతర వెనుకబడిన కులాల వారికిస్తారు. ఈ రెండు స్కాలర్ షిప్పులురిజర్వుచేయబడినవి.

భారతప్రభుత్వ స్కాలర్ షిప్పుల మొత్తములో 17 1/2 శాతాన్ని షెడ్యూలు కులాలు, షెడ్యూలు జాతులు, ఇతర వెనుకబడిన కులాల వారికి కేటాయిస్తారు. ఈ తరగతుల నుంచి తగినంతమంది యోగ్యతగల అభ్యర్థుల లభించని పక్షములోవాటిని ఇతరులకు ఇస్తారు.

ఈ స్కాలర్ షిప్పులు నిర్ణీత దరఖాస్తు ఫారాలను "డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ శాఖాలయము, ఆంధ్రప్రదేశ్, సైఫాబాద్, హైదరాబాదు.22" నుంచి పొందవచ్చు, దరఖాస్తులు యీశాఖాలయానికి 1962 ఆగస్టు 5వ తేదీలోపల చేరాలి. ప్రతి దరఖాస్తు ఫారముతోపాటు "భారత ప్రభుత్వ కార్యదర్శి, విద్యామంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ" పేరుతో ఎండార్సు చేసి ప్రాసుచేసిన ఒకరూపాయిపోస్టల్ ఆర్డరును జత చేయాలి.

నిజాంసుగర్ ఫ్యాక్టరీ ఆదాయ వివరాలు

అసెంబ్లీకి ముఖ్యమంత్రి సమర్పణ

హైదరాబాద్, జులై 15

నిజాంసుగర్ ఫ్యాక్టరీ 1961 జూన్ 30 తో ముగియు సంవత్సరానికి రూ. 48,76,672లు నికర లాభము రాగా అంతకుముందు సంవత్సరములో రూ. 69,10,962లు నికరాదాయం వచ్చిందని ఫ్యాక్టరీ నివేదికలో తెలుపబడినది. నిజాం సుగర్ ఫ్యాక్టరీ వార్షిక నివేదికను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న అసెంబ్లీకి అందచేశారు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధానికి సంతకాల ఉద్యమం

కమిటీ జాతీయాధ్యక్షతకు డా॥ ప్రసాద్ అంగీకారం

న్యూఢిల్లీ, జులై 15

అణ్వస్త్ర పరీక్షల నిషేధానికి 10 లక్షల సంతకాలు సేకరించు ఉద్యమ కమిటీ జాతీయాధ్యక్షులుగా నుండుటకు డా॥ రాజేంద్ర ప్రసాద్ అంగీకరించారు.

కమిటీ అధ్యక్షుడు శ్రీ కె. కె. సింగ్ పైవిషయాన్ని యిచట ప్రకటిస్తూ అణ్వస్త్ర పరీక్షల నిషేధానికి 10 లక్షల సంతకాలను సేకరించుటలో గాంధీ పీస్ ఫౌండేషన్ కార్యనిర్వాహకవర్గం సహాయపడుతుందని చెప్పారు. సంతకాల సేకరణోద్యమం ప్రపంచ మంతా సాగింపబడును.

నారాయణగూడా బాలికల పాఠశాల ఉపాధ్యాయినీసంఘం

హైదరాబాద్, జులై 15

నారాయణగూడాలోనిబాలికల్ధార్థ సాధక బాలికోన్నత పాఠశాలలో యీనెల 11 వ తేదీన ఉపాధ్యాయినీ సంఘ సమావేశమునకు శ్రీ ఎ. నాగభూషణం (స్పెషల్ తెలుగు ఇన్‌స్పెక్టర్) చే ప్రారంభోత్సవము జరుపబడెను. ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి డి కస్తూరీ ప్రసాదు సంఘ కార్యదర్శిని, కోశాధికారిణి. ఇతర సభ్యురాండ్రను పరిచయము చేసిరి.

శ్రీ నాగభూషణం ఉపాధ్యాయ వృత్తి గొప్పతనమును గూర్చి, వారి కర్తవ్యములను గురించి ఉపన్యసించిరి.

తదనంతరము తేనీటి విందుతోను శ్రీమతి వై. ఆర్. వెంకుదేవి (కార్యదర్శిని) వందన సమర్పణతో సభముగిసెను.



పాఠశాల విద్యార్థులకొరకు రాష్ట్రప్రభుత్వము, కేర్ సంస్థ సంయుక్తముగా యేర్పాటు చేసినమాధ్యాహ్నిక ఉచిత భోజన కార్యక్రమానికి అమెరికన్ రాయబారి గాల్‌బ్రేత్ ఈ నెల 8న సత్యాపూర్‌లో ప్రారంభోత్సవము చేశారు ఆయన విద్యార్థులకు ఆహార పదార్థాన్ని వడ్డిస్తున్నదృశ్యం.

షాద్‌నగర్ తహసీల్ ఆఫీసుక్లర్కు అరెస్టు

లంచం తీసుకున్నట్లు నేరారోపణ

హైదరాబాద్, జులై 15

షాద్‌నగర్ లోతహసీల్ కార్యాలయంలో యు. డి. సి. గాఉన్న శ్రీ సున్నెపురెడ్డి అనునాతనిని మొన్న అవినీతి నిరోధకశాఖవారు శ్రీ బాలిరెడ్డి అను వాతనినుండి రు. 25 లంచం తీసుకుంటుండగా అరెస్టుచేశారు.

తహసీల్ ఆఫీసునుండి శ్రీబాలిరెడ్డికి రు 00 రావలసి ఉండగా పైళ్లు ఆధికారికి పంపడానికై ఆక్లర్కు లంచం కోరాడట. దర్యాప్తు జరుగుతున్నది.

ఎం.ఎస్సి. [ఫైనల్] జుయాలజీ పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, జులై 15

1962 మార్చిలో జరిగిన ఎం. ఎస్సి. జుయాలజీ ఫైనల్ పరీక్షా ఫలితాలు ఈ దిగువ ఇవ్వబడినవి:-

ప్రథమశ్రేణి మెరిట్ ప్రకారం: 210 ఎస్. నవీనచంద్ర, 211 ఎస్. ఆర్. రాఘవన్, 237ములూరి వెంకటేశ్వరరావు. రెండవతరగతి: 203 204 206 208 2 9 212 213 214 మరియు 216. మూడవ తరగతి: 205 215. ఎం. ఎ. (ప్రీవియస్) సోషియాలజీ నెం. 850 అభ్యర్థి ప్యాసయినాడు.

శ్రీ పోల్సాని నరసింగరావు కృతజ్ఞతలు

హైదరాబాద్, జులై 15

తెలంగాణా తూర్పు ఉపాధ్యాయ నియోజకవర్గము నుండి రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ అధికార అభ్యర్థిగా అత్యధిక మెజారిటీతో రాష్ట్ర శాసన మండలికి ఎన్నికయిన శ్రీ పోల్సాని నరసింగరావుగారు యీదిగువపత్రికా ప్రకటనద్వారా తమ కృతజ్ఞతలు అందచేయుచున్నారు:

ఉపాధ్యాయులకు ప్రాతినిధ్యము వహించు అవకాశము కల్గుట నాకు గర్వకారణము. స్టేట్ టీచర్స్ యూనియన్ నాయకత్వమును కార్యకర్తలను ప్రత్యేకముగా నాకు ఓటుచేసిన ఓటర్లను నేను అభినందించుచున్నాను. నా కార్యక్రమానుసారము అన్ని స్థాయిల్లో ఉపాధ్యాయుల పరిస్థితుల అభివృద్ధి చేయుటకు సర్వాత్మనా కృషిచేయగలనని యూనియన్ ఉపాధ్యాయులందరికి హామీయిచ్చుచున్నాను."

గట్టికలప స్లీపర్ల సరఫరాకు 3 మాసాల అదనపు గడువు

భారత ప్రభుత్వానికి బర్మా కలప సంఘం అభ్యర్థన

రంగూన్, జులై 15

నౌకా రవాణా పరిస్థితులుఇబ్బందికరంగా యున్నందుకు 14800 టన్నుల గట్టికలప స్లీపర్లను సరఫరా చేయుటకు 3 మాసాల గడువును పొడిగించాలని బర్మా ప్రభుత్వ కలప సంఘం భారత ప్రభుత్వాన్ని కోరింది. గతసంవత్సరం ఫిబ్రవరి 14న 18 మాసాల ఒడంబడిక కుదుర్చుకోబడియుండెను. భారత దేశంతో ఒడుంబడికల్లో యిది రెండవది. 1958లో 21 వేల టన్నుల సరఫరాకు ఒక ఒడంబడిక ఒడుస్కుకోబడి యుండెను.

ఇండియా-పాకిస్థాన్‌ల మధ్యయుద్ధప్రచారం

ప్రసిడెంట్ అయూబ్ ప్రలాపాలు

కరాచి, జులై 15

ఇండియా-పాకిస్థాన్‌లు స్నేహ సంబంధాలు నెలకొల్పుకుంటేతప్ప ఈ దేశాలమధ్య యుద్ధం పొవగేప్రసాదం శాశ్వతంగా ఉంటుందని పాక్ అధ్యక్షులు అయూబ్ ఖాన్ నిన్న ప్రకటించారు.

కరాచినుండి రావల్పిండికి రైలులో వెళ్లుతూ మార్గమధ్యంలో ఒక సభలో పాల్గొన్న అయూబ్ ఖాన్ కాశ్మీర్ సమస్య పరిష్కారంకానిది ఈ దేశాల మధ్య స్నేహసంబంధాలు నెలకొనజాలవన్నారు. అయూబ్ ఖాన్ ప్రజా సమస్యలపరిష్కారంచేయుటకు హైద్రాబాద్, (సింధు) భావల్పూర్, మాంట్ గొమరి, లాలాముస్తా, లాహోర్‌లలోసభలలో పాల్గొన్నారు.

రాష్ట్ర కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకుల మహాసభ

రాష్ట్ర ఆర్థికమంత్రిచే ప్రారంభోత్సవం

హైదరాబాదు, జులై 15

ఆంధ్రప్రదేశ్ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకుల తృతీయ మహాసభ హైద్రాబాదు కోపరేటివ్ యూనియన్ భవనంలోనిన్న జరిగింది. రాష్ట్ర ఆర్థిక సహకార శాఖల మంత్రి శ్రీ జానారెడ్డి సభను ప్రారంభిస్తూ సహకారోద్యమం ప్రజోద్యమముగా రూపొందిందన్నారు. ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలకు చెందిన సహకార సంస్థలనువిలీనీకరణ మొనర్చుటకుదోహదం చేయుసమగ్ర సహకార బిల్లు వచ్చే వారంలో అసెంబ్లీలో ప్రతిపాదించబడుతుందని ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ అవతరించిన మీదట తెలంగాణాలోని సహకార పరపతి సంఘాలు సాధించిన ప్రగతిని రాష్ట్ర మంత్రి శ్రీ జానారెడ్డి వివరించారు. ఆంధ్ర ప్రాంతంలోని కోపరేటివ్ బ్యాంకుల కృషినిప్రస్తావించారాయన. ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలోని కేంద్ర సహకార బ్యాంకులు విలీనీకరణమైన తర్వాత తెలంగాణా ప్రాంతంలోని సెంట్రల్ కోపరేటివ్ బ్యాంకులు బాగా స్థిరపడి తమ కృషిని సాగింపగలవని ఆశిస్తున్నామన్నారాయన ఆంధ్రా స్టేట్ కోపరేటివ్ బ్యాంకు అధ్యక్షులు శ్రీ ఆర్. దశరథరామారెడ్డి తమ స్వాగతోపన్యాసములో 1959 నుంచి ఆంధ్రా స్టేట్ కోపరేటివ్ బ్యాంకుచేసిన కృషినిసహకార రంగంలో సాధించిన అభివృద్ధిని పేర్కొన్నారు.

హైద్రాబాదు కోపరేటివ్ ఎగ్జిక్యూటివ్ బ్యాంకు అధ్యక్షులు శ్రీ వి. నరసింహారెడ్డి తమ ఉపన్యాసములో ఆర్థిక సహకార శాఖలకు కలపాలని ప్రభుత్వప్రభుత్వం తీసుకొన్న నిర్ణయంపట్ల తమ హర్షాన్ని వెల్లడిస్తూ ఈ యేర్పాటు సహకారోద్యమానికి యెంతోదోహదకారి అగుగలదని ఆశిస్తున్నామన్నారు

తెలంగాణాలో సహకార ఉద్యమం యింకా అభివృద్ధిదశలోనున్నదని ఆయన చెప్పారు- తర్వాత సహకార సంస్థల రిజిస్ట్రార్ శ్రీ చందా రెడ్డి ప్రసంగించారు.

ఇరాక్‌లోనూనె పరిశోధనదుజాతీయ కంపెనీ

త్వరలో యేర్పాటుచేయనున్నట్లు ఇరాక్ ప్రధాని ప్రకటన

బగ్దాద్, జులై 15

ఇరాక్ తిరుగుబాటు ప్రస్తుత వార్షికోత్సవాల అనంతరం దేశములో నూనె పరిశోధనకు త్వరలో ఒక జాతీయ కంపెనీ యేర్పాటుచేయబడుతుందని ఇరాక్ ప్రధాని మేజర్ జనరల్ అబ్దుల్ కరీం కాసిం నిన్న ప్రకటించాడు.

గత సంవత్సరం తిరుగుబాటు తరువాత జనరల్ కాసిం అధికారములోకి వచ్చాడు. తిరుగుబాటు వార్షికోత్సవాల సందర్భంగా నిన్న ఇచట పైనికకళాశాలపట్టభద్ర ఉత్సవాలలోకాసిం 2 గంటలపాటు ప్రసంగించాడు. ఇరాక్ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచుటకునూనె ఉత్పత్తినధికముచేయుటలో విదేశీ కంపెనీలు విఫలమయ్యాయని ఆయన ఆరోపించాడు. కువైత్, అల్జీరియా తదితర సమస్యలను గూర్చి గూడ ఆయన ఉపన్యసించాడు.

పరకట్నాల ప్రభావానికి గురికావద్దు

మార్వాడీ యువకులకు శ్రీ రామకృష్ణధూత్ హితవు

హైద్రాబాదు, జులై 15

గాంధీభవన్‌లో నిన్న జరిగినరాష్ట్ర మార్వాడీల ద్వితీయ సమ్మేళనమునకు ప్రముఖ జాతీయవాది శ్రీ రామకృష్ణధూత్ అధ్యక్షత వహిస్తూ ప్రజాసేవ చేయుటకు స్థానికులతో కలసి మెలసి పనిచేయాలని మార్వాడీలకు విజ్ఞప్తి చేశారు. సాంఘిక సేవచేయుటకు మార్వాడీ యువకులు దీక్షతో కృషిచేయుటకు తమ జీవితాలను అంకితం చేయాలని పరకట్నాల వ్యతిరేకానికి గురికాకుండా వుండాలని ఆయన హితవు చెప్పారు.

నిజామాబాదు జిల్లా బీడీ మజ్దూర్ సంఘం

అధ్యక్షుని రాజీనామా

(మా విలేఖరి)

నిజామాబాదు, జులై 16

నిజామాబాదుజిల్లా బీడీ మజ్దూర్ సంఘాధ్యక్షులుగానున్న శ్రీ కె. అనంతరెడ్డి అధ్యక్ష స్థానానికి రాజీనామా చేశారు శ్రీ రెడ్డి యీ సంస్థకు అరు సంవత్సరములుగా అధ్యక్షులుగా ఉన్నారు- నిరసహాయంలో కార్మికుల వేతనముల గురించి చాలా ఉద్యమములు జరిగినవి ఈ సంస్థను శ్రీ రెడ్డి సోషలిస్టు పార్టీలో ఉన్నప్పుడు స్థాపించారు. కాంగ్రెస్‌లో చేరుట సమస్యల మూలకముగా పోయినాడు పీఠరాజీనామా జిల్లా లోను న్న జాతీయ కార్మిక వర్గాలను ఆశ్చర్యపరిచినది.

భూమిశిస్తు హెచ్చింపుపై ప్రతిపక్షాల ప్రచారం నమ్మకండి

నల్లగొండలో శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి

(మా విలేఖరి)

నల్లగొండ, జులై 15

ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖా మంత్రి, శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి కార్మిక, రవాణా వ్యవహారాలమంత్రి శ్రీ గురుమూర్తి, అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ సభ్యులు శ్రీ జి. సంజీవరెడ్డి (ఎం యల్ ఎ.) గత 8 వతేదీన నల్లగొండకు అరుదెంచారు. టూరిస్ట్ బంగళావద్ద స్థానిక ప్రముఖులు, ప్రజలచే ఘనముగా స్వాగతమీయబడినది.

స్థానిక పురపాలక సంఘముచేఆర్థిక శాఖా మంత్రికి, కార్మిక వ్యవహారాల మంత్రికి జి. సంజీవరెడ్డి శ్రీ సి. హెచ్. శంకర్‌రావు (నల్లగొండ ఎం. ఎల్. సి.)లకు పౌర సన్మానము చేయబడింది. తదుపరి స్థానిక వాడీ మండలిచే కార్మిక వ్యవహారాలమంత్రి శ్రీ గురుమూర్తికి సన్మానంచేయబడింది. అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు సభ్యులు శాసనసభ్యులైన శ్రీ సంజీవరెడ్డికి జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు తరపున నల్లగొండ జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ రామ లింగారెడ్డి సన్మానపత్రాన్ని సమర్పించారు. సమావేశానికి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు.

సమావేశంలో శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ నల్లగొండ జిల్లా చాలా వెనుకబడిన ప్రాంతమని అందువలన ఈజిల్లాకు అదనముగా ఆర్థికసహాయం చేయడానికిగాను యోచనలోయున్నదన్నారు. ప్రణాళికలు పురోగమిస్తేనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు అందువలన ప్రణాళికల పురోగమనానికి మనం చాలాఆర్థికాన్ని వ్యయపరుస్తూయున్నామనితవ్యయం వలన రాష్ట్రం కొంత ఆర్థికంగా వెనుకబడటం తటస్థించిందని ఈలోటును భర్తీచేయడానికి ప్రస్తుతం కొన్ని పన్నులు విధించడం జరుగుచున్నదని మన దేశాభివృద్ధికి గాను మనం పన్నులు చెల్లించాలని ప్రణాళికలను విజయవంతం చేయాలనీ ఆయన సూచించారు. భూమిశిస్తు హెచ్చింపు విషయాన్ని ప్రస్తావించి భూమిశిస్తు హెచ్చింపుసుగూర్చి ప్రతిపక్షాలవారు అతిశయోక్తులతో చిత్రణ చేయుచున్నారని, ఇంతవరకు ఈవిషయంలో అంతిమ నిర్ణయం గైకొనబడలేదని, దీనిని గురించి ప్రతిపక్షాలవారు ప్రచారం చేయుచున్నంత హెచ్చింపు మాత్రం జరుగదని ఆర్థికమంత్రి తెలియచేస్తూ కొంత హెచ్చింపు జరుగుతుందన్నారు. మంత్రి మండలిలోయున్నవారు రైతుకుటుంబానికి చెందినవారే కావున సర్వదా రైతు క్షేమాన్ని దృష్టియందుంచుకొని వారు తుది నిర్ణయము తీసుకోవడం జరుగుతుందని ఆయన చెప్పారు.

రాష్ట్ర కార్మిక మరియు రవాణా వ్యవహారాలమంత్రి శ్రీ వి. వి. గురుమూర్తి ప్రసంగిస్తూ తాము ఈ జిల్లాకు చాలా సన్నిహితులమని పేర్కొన్నారు. నల్లగొండ ఐస్సు స్టాండు అభివృద్ధి పరచడానికి అవసరమయిన చర్యలు అతిత్వరలో గైకొనబడగలవని ఆయన చెప్పారు. ఈమధ్య అన్ని ఆర్. టి. సి. బస్ డిపోలకుమాతనమైన బస్సులనరళరాచాలా చురుకుగా పాగుచున్నదన్నారాయన. తదుపరి శ్రీ జి. సంజీవరెడ్డి నల్లగొండజిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ జి. యస్. రెడ్డి, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ రామకృష్ణారెడ్డి, భోనగిరి శాఖా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ టి. లక్ష్మారెడ్డి, శ్రీ వి. హెచ్. శంకరరావు యం-యల్-సి- ప్రభృతులు ప్రసంగించారు

డా॥ శ్రీ యం వి గుప్త వందన సమర్పణతో సమావేశము ముగిసింది.

అజర్ బైజాన్ ప్రాంతంలో వరదలు

టెహరాన్, జులై 15

అజర్ బైజాన్‌లో వరదలవల్ల 17 గ్రామాలు ధ్వంసంకాగా ఆరుగురు చనిపోయారు. వందలమంది ఇండ్లు లేకుండా అయినారు. వేలాది పశువులు మరణించాయి.

టాండన్ స్మారక భవనం

రు. లక్షన్నరతో నిర్మాణానికి సంకల్పం

లక్నో, జులై 15

గా॥ బి. పి. పురుషోత్తమ దాస్ టాండన్ భవన పరు అలహాబాదు హిందుస్థాన్ అకాడమీ నిర్మించగలదు. ఈ భవ నిర్మాణానికి ఒకటిన్నర లక్షల వ్యయముకాగలదని అంచనా. యు-పి-ప్రభుత్వము ఈ భవనానికి తగు నిధులాన్ని ఇవ్వగలదు.

సహకార వ్యవసాయ సంఘాల నిర్వహణ

ఈనెల 3వ వారంలో పార్లమెంటు సభ్యులచే పరిశీలన

న్యూఢిల్లీ, జులై 15

పంజాబు, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, మైసూరు ఈ నాలుగు రాష్ట్రాలలోనూ సహకారవ్యవసాయ సంఘాలు ఎలా పనిచేస్తున్నదీ పార్లమెంటు సభ్యులు బట్టుబట్టుగా జులై 8వ వారములోనూ తర్వాత సెప్టెంబరు లోనూ పరిశీలన జరుపుతారు.

నమూనా పథకాలు అమలుపరచిన ప్రాంతాలలో 1961-62 లో 800ల సహకార వ్యవసాయ సంఘాలు నెలకొల్పబడ్డాయి. ఆ సంవత్సరములోనే ఇతర ప్రాంతాలలో ఇటువంటివి 500 సంఘాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఇవికాక 1400లకు పైచిలుకు పాత సంఘాలు పనిచేస్తున్నాయి. ఈ సంఘాల పెరుగుదల అన్ని సందర్భాలలోనూ ఒకే విధముగా లేదు. సమాజాభివృద్ధి, పంచాయత్‌రాజ్, సహకార వ్యవహారాలశాఖమంత్రి కొన్ని రాష్ట్రాలలో బాగా పనిచేస్తున్న సహకార వ్యవసాయ సంఘాలను గురించి పార్లమెంటులో ప్రస్తావించారు. మే నెలలో సమావేశమైన జాతీయ సహకార వ్యవసాయ సలహా బోర్డు సమూహ వ్యవసాయ సంఘాలు సాధించిన అభివృద్ధిని సమీక్షించి సమాజాభివృద్ధి, సహకార వ్యవహారాల మంత్రిత్వశాఖ శాలూకు పార్లమెంటు సభ్యుల సలహా సంఘసభ్యులు జులై, ఆగస్టు మాసాలలో కొన్ని సహకార వ్యవసాయ సంఘాలను చూడవలసినదిగా ఆహ్వానించ వచ్చునని కూడా సిఫారుచేసింది. సహకార వ్యవహారాల శాఖ ఉపమంత్రి శ్రీ ఎస్. డి. మిశ్రా ఆహ్వానానికి పార్లమెంటు సభ్యుల ఆమోదము లభించిన తర్వాత వారి పర్యటనకయి ఏర్పాట్లు జరిగాయి.

ఫ్రాన్సు విప్లవ వార్షికోత్సవం

పారిస్, జులై 15

ఫ్రాన్సు తన 178వ విప్లవ వార్షికోత్సవాన్ని సైనిక పరేడు జాణసాంచాల శాల్పులు విధులలో నృత్యప్రదర్శనతో జరుపుకున్నది.

ఈ తడవ సైనిక పరేడులో అల్జీరియా సైనికులు పాల్గొనలేదు. ఈ పరేడును ప్రెసిడెంట్ డీగాల్ వీక్షించాడు. దీనిలో 11 వేల సైనికులు సాయుధ శకటాలు పాల్గొన్నవి.

డాక్టర్ లుఖ్మాన్‌గారు తన విద్యలో ఆరితేరిన ఆచార్యులు శ్రీ ఎం. ఏ. ఖాదర్ (అడ్వొకేట్)

రెడ్డీస్ "గేలాన్" మాంసాల్ శాలాలు హైద్రాబాద్ (ఆ పీ సు హైద్రాబాద్ అబిడ్‌రోడ్ గ్రామర్ స్కూల్ ఎదుట).

ఇట్లు వ్రాస్తున్నారు. 1942 సంవత్సరమునుండి భారతదేశపు ప్రఖ్యాత నేత్ర పరీక్షకులతో అప్పుడపుడు నా నేత్ర పరీక్ష చేయించితిని వారిచ్చిన కంటి జోళ్ళు వాడితిని కాని లాభము కలుగలేదు. కాని డాక్టర్ లుఖ్మాన్ తన విద్యలో గొప్ప కళాకారుడు. ఆరితేరిన ఆచార్యులు. ఈ నా అభిప్రాయాలను ఆరోగ్యము పొందిన నా మిత్రులు చెప్పుటవల్ల వినియోగించి యిరవై దినముల నా స్వంత అనుభవమున్నది వ్రాయుచున్నాను. (పూజ్య అడ్వొకేటు గారు సుమారు మూడు మాసముల క్రితము డాక్టర్ లుఖ్మాన్ సాహెబ్ గారివద్ద తన కండ్లు పరీక్ష చేయించుకొని ఒక జోడు తీసికొని ఇప్పుడు ను వకీలుగారు వాడుకొనుచున్నారు.)

మే నేజర్
డాక్టర్ లుఖ్మాన్
వం॥ ఎం. ఏ. ఖాదర్
1-7-62.

నోట్:- మీరును మీ కన్నులకు అనువగు కంటిజోడు తీసికొనుటకు సాయపడు కాలము 4 నుండి 8 గంటల వరకు వచ్చి రాష్ట్ర ప్రఖ్యాత నేత్ర పరీక్షా నిపుణులచే

అక్టోబర్ 13 న సిలోన్‌ను దర్శించ నెహ్రూ అంగీకారం

కొలంబో, జులై 15

కొలంబోసమీపమందలి నవిన్నాలో ఆయుర్వేద పరిశోధక సంస్థ ప్రారంభోత్సవము జరుపుటకు ప్రధాని శ్రీ నెహ్రూ అక్టోబర్ 13న సిలోన్‌ను దర్శించుట కంగీకరించారని సిలోన్ ఆరోగ్యమంత్రి శ్రీ ఏ- పి- జయసూరియ మొన్న ఇచట ప్రకటించారు. శ్రీ నెహ్రూ ఒకటి, రెండు రోజులు మాత్రమే సిలోన్‌లో యుంటారని శ్రీ జయసూరియ విలేఖరులతో చెప్పారు.

సెప్టెంబర్‌లో జరుగనున్న కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశములో పాల్గొని తిరిగి వచ్చునపుడు ప్రధాని శ్రీ నెహ్రూ ఘనా, నైజీరియా దేశాలను దర్శిస్తున్నందున సిలోన్‌ను అక్టోబర్ 13లోగా దర్శించలేక పోతున్నారని ఆయన అన్నారు. ఒక పరిశోధక వైద్యశాలకుగూడ శ్రీ నెహ్రూ శంఖుస్థాపన జరుపుతారు.

పాక్ రాజకీయ పార్టీల బిల్లు సవరణ

రావల్పిండి, జులై 15

పాకిస్తాన్ భద్రత చట్టము యితర చట్టములక్రింద ప్రస్తుతం నిర్బంధమున్న రాజకీయ నాయకులు భవిష్యత్తు రాజకీయపార్టీలలో సభ్యులగుటకు వీలుగా రాజకీయపార్టీల బిల్లులో ఒక సవరణను పాక్ నేషనల్ అసెంబ్లీ నిర్ణయించింది

8 మాసాలపాటు నిర్బంధములో నున్నవారు నిర్బంధముమడి విడివడిన తర్వాత 5 యేండ్ల వరకు యే రాజకీయ పార్టీలోను చేరుటకు రాజకీయ పార్టీల బిల్లులో వీలులేకుండింది.

శ్రీశైలం, తిరుపతి పర్యటనకు జూలై 21న రాష్ట్రపతి ప్రయాణం

హైదరాబాదు, జూలై 15

శ్రీశైలం, తిరుపతి పర్యటనకు రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ జూలై 21న యిచటనుండి ప్రత్యేక రైలులో బయలు దేరుతారు- సోమవారం కర్నూలుచేరి అచటి నుండి కారులో శ్రీశైలంవెళ్ళి రాత్రి అచట గడిపి మరునటిరోజు మధ్యాహ్నం రేణిగుంటకు బయలుదేరి బుధవారం రేణిగుంటచేరి అక్కడి నుండి తిరుపతి వెళ్తారు- బుధవారం రాత్రికి రేణిగుంట నుండి బయలుదేరి జూలై 26 గురువారం హైదరాబాదు చేరుకుంటారు-

పాశ్చాత్య రాజ్యాల ఒత్తిడికి పాకిస్తాన్ లొంగదు

పాక్ ఇంధనశాఖ మంత్రి ఘట్టో ప్రకటన

రావల్పిండి, జులై 15

ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ అధ్యక్షతనగల ప్రస్తుత ప్రభుత్వం మినహాయించి పాకిస్తాన్ యొక్క పూర్వపు అన్ని ప్రభుత్వాలు పశ్చిమ రాజ్యాల ఒత్తిడులకు గురై వ్యవహరించినవేనని ఇంధనశాఖామంత్రి పదలు విద్యుచ్ఛక్తి ఘట్టో తెలిపాడు.

పాక్ జాతీయ అసెంబ్లీ సమావేశములో మాట్లాడుతూ ఇతను ఏ సమస్యపై నైనా పాకిస్తాన్ అన్ని దేశాలతో సంప్రదించి ఆలోచించగలదన్నారు. యునైటెడ్ స్టేట్సు వ్యతిరేకిస్తున్నా సోవియట్ సహాయంతో పాకిస్తాన్‌లో ఇంధన తైలాల అన్వేషణకై ఒకకర్మాగారాన్ని కుదుర్చుకోవడాన్ని ప్రస్తావించారు.

పైడిసంక్రాంతి, జాజిపాటలు

పైడిపాటి కావ్యద్వయ ఆవిష్కరణం

విజయవాడ, జులై 15

స్థానిక దివ్యజ్ఞాన సమాజ మందిరములో గత 6 వ తేదీన సరస్వతీ సామ్రాజ్యాధ్వర్యాన శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రి రచించిన కావ్యద్వయం "జాజిపాటలు" "పైడిసంక్రాంతి" శ్రీ కేశవపంతుల నరసింహశాస్త్రి అధ్యక్షతను ఆవిష్కరింపబడినవి. కావ్యకర్త శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రి శ్రీయుతులు కేశవపంతుల నరసింహశాస్త్రి, మంగళంపల్లి బాలమురళీకృష్ణ, నోరి నరసింహశాస్త్రి, తల్లావజ్ఝల శివశంకరశాస్త్రి, విల్లలమర్రి వేంకటహనుమంతరావు, కంచివానుదేవరావు ప్రభృతులను సత్కరించడమేకాక జాజిపాటలు పాడిన కుమారి పద్మిని, రంగనాయకులనుకూడా ఆశీఃపురస్సరంగా సన్మానించారు. సుబ్బరామశాస్త్రిని నవలా రచయిత "వారికిషన్" మాతన వస్త్రాలతో సత్కరించారు.

శ్రీ బాలమురళీకృష్ణ సభను ప్రారంభిస్తూ నేడు బాలా గేయాలు విద్యాంసులకళా కౌశలంవల్ల తున్నవని, శాస్త్రిగారి గేయ భావసాంద్రతయే కాక సగుణమైనవర్ణన ఉన్నదని, అని విమర్శిస్తున్నట్లు తమ సంపగిలిగానని, శాస్త్రి నాక సంగీత పాటికగా అభిప్రాయపడుతు చెప్పారు.

శ్రీ కేశవపంతుల నరసింహశాస్త్రి జాజిపాటల మాలలోనుండి "జాజి పాట కావ్యాన్ని ఆవిష్కరిస్తూ పవిత్రమైన ప్రేమ శాస్త్రిగారి పాటలలో తొణికి సలాడుతున్నదన్నారు.

స్వామీ శివశంకరులు "పైడిసంక్రాంతి" కావ్యాన్ని ఆవిష్కరిస్తూ పద కవిత్వంలోనూ, వచన కవిత్వంలోనూ సుబ్బరామశాస్త్రిదిట్టలనిప్రశంసించారు. రచయితహృదయవాదులనీ, వారి కావ్యాలన్నీ పరిమాణంలో చిన్న వేఅయినా లవి సరస్వతీదేవికి కంఠాభరణాలన్నారు. విమర్శకులు వారి బాధ్యతను సరిగా నిర్వహించడంలేదనీ, ఒక కావ్యం ఆనమకున్న విధంగా కవి వ్రాయలేదని విమర్శిస్తున్నారనీ, కవి వ్రాసినదానిలో గుణదోషాలు మాత్రమే చూడాలనీ అన్నారు" సహృదయుడయిన వాడు కవికి సహాయంచేసే మార్గాలు చాలా ఉన్నవి. కావ్యాన్ని ప్రశంసికొనవచ్చు" లేదా పైన్నే హితుడిచేత కొనివించవచ్చు. లేదా ఆ కావ్యం మంచిదని పదిమందితో చెప్పవచ్చు. లేదా ఒక పత్రికకు ఒకవ్యాసం వ్రాయవచ్చు. అల్లాసహృదయుడు తన బాధ్యతను తాను నిర్వహింపనిదోషంచేత గుంచి కావ్యాలకు ప్రచారంతగ్గి. అసక్కావ్యాలే గ్రంథులు కావ్యాలనుకొనే నేడుస్థితి వస్తుంది అందుచేతనే నేను కావ్యావావిష్కరణోత్సవాలను ప్రోత్సహిస్తున్నాను. పత్రికలు కూడా వాటికి ప్రాధాన్యం ఇవ్వడం హర్షింపవలసిన విషయం" అన్నారు-

శ్రీ విల్లలమర్రి వేంకటహనుమంతరావు మాట్లాడుతూ శాస్త్రిగారు ఒక పవిత్రమయిన నాయికను ఆంధ్రసాహిత్యానికందించారని, వీరి నాయికా నాయకుల దాంపత్యం జన్మాంతర సంబంధంకలదని అన్నారు-

చుక్కాని సంపాదకులు శ్రీ కంచివానుదేవరావు మాట్లాడుతూ జాజిపాటలను తమ పత్రికలో ప్రచురించే భాగ్యం కలిగిన దన్నారు. శ్రీ సూరి పెద్దికృష్ణమూర్తి రచయితను ప్రశంసిస్తూ పద్యాలు చదివారు. శ్రీ బొడ్డు బాపిరాజు రచయితను ప్రశంసిస్తూ ఒక గేయాన్ని పంపారు.

సభాధ్యక్షులు శ్రీ కేశవపంతుల నరసింహశాస్త్రి (అశాశ్వతవాణి, విజయవాడ) మాట్లాడుతూ లోకంలో కవి త్వంచెప్పడంఅనేదిసహజంగానే వ్రాయడం అనడంసహజంకాదన్నారు. శాస్త్రిగారుబు అక్షరాలు అని అనవలసినచో వర్ణము అనడానికే ప్రాధాన్యంఇచ్చారని చిత్రకారుడు, కవి, వర్ణోపాసకులే ననీ అన్నారు. కాళిదాసు "అనాఘ్రాతంపుష్పం" అని మరొక కవిజీవకుసుమస్య అని స్త్రీని పూవును పోల్చడం జరిగిందనీ అట్లే శాస్త్రిగారుజాజిపూవు పేరును కావ్య నాయకను చేశారనీ అన్నారు. వచనంతో కూడిన పద్యం, వాద్యంతోకూడినగీతం వంటిదనిభావిస్తున్నాడనీ, జాజిపాటలు సంగీతసాహిత్య సమ్మేళనం పొందినవనీ, ఆధ్యాత్మిక తత్వంతో కూడినవనీ చెప్పారు.

శ్రీ బి.వి. నరసింహారావు శ్రావ్యముగా పాటలు వినిపించితనశిష్యవర్గానికి నేర్పుతానని చెప్పారు-

శ్రీ అయ్యంకి వెంకట రమణయ్య "ఎంకి"వలె "జాజి" ఆంధ్ర సాహిత్యములో చిరకాలం నిలుపగలదన్నారు

మర్రిగూడెంలో గ్రంథాలయ భవన నిర్మాణం

శ్రీ ఎన్. రామచంద్రరావు వదాన్యత

(స్వ.వి)

ఖమ్మం, జులై 15

భద్రాచలం తాలూకా మర్రిగూడెం "షణ్ముఖేశ్వర మిత్రవాణి గ్రంథాలయము" నకు శ్రీ శ్రీ బాగులపాటి సీతమ్మ జ్ఞాపకార్థం వారి మనుమడు శ్రీ బాగులపాటి రామచంద్రరావు గ్రంథాలయ నూతన భవనము నిర్మాణముచేయించి యిచ్చుటకు వాగ్దానముచేసి, స్తంభములు కట్టించుటకు ముందుగా మూడువందల రూపాయలు గ్రంథాలయాధ్యక్షులు శ్రీ మంతుల గోపాలరావుకు యిచ్చారని గ్రంథాలయ కార్యదర్శి నల్లగొళ్ళ వెంకటేశ్వరరావు తెలియచేశాడు. భవన నిర్మాణమునకు అధ్వర్యంవహించుటకు శ్రీ మంతుల గోపాలరావు, చలకంటి వీరయ్య, ఎన్. వెంకటేశ్వర్లుకు అధికారం యిచ్చినది.

దొంగసారా అమ్మకం

[illegible] ప్రాంతంలో

సమానముగా [illegible]

రాజస్థానీ మహిళలకు శ్రీమతి లలితాసచార్ హితవు

హైదరాబాదు, జులై 15

రాష్ట్రములో రాజస్థానీ మహిళల సమావేశ శ్రీమతి సత్యవాణీరాయణ్ లోయా అధ్యక్షతన నిన్న గాంధీ భవన్‌లో జరిగింది. శ్రీమతి లలితా సచార్ సభను ప్రారంభిస్తూ స్త్రీలు తమ కోడళ్ళను కూతుళ్ళతో సమానముగా చూడాలని సలహా యిచ్చారు. శ్రీమతి రాజేంద్రరాజిగుప్త అతిథులకు ఆహ్వానితులకు స్వాగతము చెప్పి రాజస్థానీ మహిళలు నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు.

రాష్ట్రీకుటుంబ నియంత్రణ సంఘ అధ్యక్షురాలు శ్రీమతి ప్రేమ గుప్త సభలో ప్రసంగిస్తూ కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించవలసినదని రాజస్థానీ మహిళలకు హితవు చెప్పారు. శ్రీమతి జ్ఞానకుమారి పాడా హైదరాబాదులోని రాజస్థానీ మహిళలు వివిధ రంగాలలో చేసిన కృషిని పాధించిన ప్రగతిని వివరించారు.

లేఖావళి

మేడ్చెల్ కమ్యూనిటీ హాలు

ఆర్యా!

ప్రస్తుతము మేడ్చెల్ కమ్యూనిటీ హాలులో మునిసిపాలిటీ కార్యాలయము పనిచేయుచున్నది- సుమారు 7 సంవత్సరముల క్రితము ప్రజల సారస్వత, సాంస్కృతిక కార్యక్రమాలపముల కోసము ప్రజల విరాళములు, ప్రభుత్వ సహాయముతో యీ కమ్యూనిటీ హాలు కట్టబడింది- 4 ఏండ్ల క్రితము మునిసిపాలిటీ నిర్బంధి కార్యాలయ ఉపయోగము కొరకు విశాలమందిరి వారు మునిసిపాలిటీ కార్యాలయమునకు వేరే బిల్డింగులు లేనందున తాత్కాలికముగా ఇచ్చినారు- మునిసిపాలిటీ కార్యాలయము వచ్చి నప్పటినుండి కమ్యూనిటీహాలుకు మరమ్మతు, సున్నము వేయుట మొదలయినవి చేయకపోవుటవలన వర్షము కురుస్తూ ప్రజలు కూర్చొనుటకుగూడ వీలు లేకపోవుచున్నది- ఈ విషయములు పమితి అధ్యక్షులకు అనేక మారులు తెలుపగా వారు అనేక పర్యాయములు [illegible] గాని [illegible] చేయలేదు- [illegible]లను ప్రక్కనున్న [illegible] పాఠశాల కిచ్చిన సౌకర్యము కలుగనని [illegible] ప్రజలు- అదియుగాక [illegible] పోకలకు మిక్కిలి ఇబ్బందిగానున్నది- సుమారు [illegible]లో మునిసిపాలిటీ పర్యవేక్షణ తృణమాత్రమైనా [illegible] కలుగలేదు. ఇచ్చట ప్రజలకునూ స్తోమత లేకపోయినప్పటికీ పన్నులు గుంజుటకు ఒక ఎగ్జిక్యూటివు ఆఫీసరు, అకౌంటెంటు, గుమాస్తా. బిల్లు కలెక్టరు, జమాను సమావేశ బత్తాలు [illegible] కార్యక్రమములు, వైర్లెస్ ఆలవెన్సులు మునిసిపాలిటీ పేర జరుగుతున్న దుబారావ్యయము. స్థానిక స్వపరిపాలనా శాఖవారు ప్రజలకు మేలుకలిగించే ఉద్దేశముంచే మునిసిపాలిటీ ప్రజల గౌరవాన్ని పొందేలాగు తగుచర్య తీసుకొన ప్రార్థన.

ఇట్లు

మేడ్చెల్ 12-7-62 ఎల్.జగదీశ్వరయ్య

—×

గజ్వేలునుంచి సిద్దిపేటకు అదనపుబస్సుల అవశ్యకత

ఆర్యా!

సిద్దిపేట-హైదరాబాద్ బస్సులు గజ్వేలు మీదుగా గత 10 యేండ్లుగా నడుస్తున్నాయి. సిద్దిపేటనుంచి పనుల మీద గజ్వేల్‌కు వచ్చినవారు తిరిగి ఇండ్లకు వెళ్ళడానికి సాయంత్రం వేళలందు బస్సులులేక యిబ్బందులకు గురి అవుతున్నారు. మధ్యాహ్నం 3గంటలకు హైదరాబాద్ నుంచి ఒక బస్సు గజ్వేల్‌కు చేరి అక్కడినుంచి సిద్దిపేటకు వెళ్ళుతుంది. అదేబస్సు హైదరాబాద్‌కు తిరిగిపోతుంది. గజ్వేలునుంచి సిద్దిపేటకుపోవు బస్సులు సాయంత్రం 5 గంటల వరకు లేనందువలన ఉదయము పనుల మీద వచ్చి వారు మధ్యాహ్నం బస్సు అందని పక్షంలో తరువాతి బస్సులకొరకు వేచి ఉండవలసి వస్తున్నది. ఈపరిస్థితులను గమనించి గజ్వేలునుంచి సిద్దిపేట పోవు వారి కొరకు సాయం సమయములో అదనపు బస్సులు నడిపించ వలసిందని ఆర్.టి.సి. అధికారులకు నా విజ్ఞప్తి.

ఇట్లు

రాఘవేంద్రరావు

ప్లీడర్, సిద్దిపేట

—×

జగత్యాల ఎన్నికల పిటీషన్ విచారణ

జగత్యాల, జులై 15

స్థానిక ఇన్‌స్పెక్టరు బంగ్లాలో యీ నెల 11న వరంగల్ సెషన్స్‌జడ్జి శ్రీ మురహరిరావుగారు జగత్యాల ఎన్నికల పిటీషన్ కేసు విచారణ సాగించారు.

పిటీషనర్ శ్రీ డి. హన్మంతరావు విచారణ అనంతరము ఈ కేసులో ప్రభుత్వఅధికారులయిన కరీంనగరము జిల్లా ఎగ్జిక్యూటివు ఇంజనీర్, జిల్లా పరిషద్ సెక్రటరీ, జిల్లాపరిషద్ అసిస్టెంటు ఇంజనీరు మరియు సూపరింటెండెంటు ఇంజనీరు ఆఫీసు హెడ్ క్లర్కు అనధికారిగా శ్రీ అబ్దుల్ మజీద్ హాజరై సాక్ష్యాలు తీసుకోబడినాయి.

రెస్పాండెంటు శ్రీ యం. ధర్మారావు విచారించబడి కోర్టు మరునాటి ఉదయమునకు వాయిదా పడినది.

మరునాటి ఉదయము కోర్టు సమావేశమై శ్రీ యం. ధర్మారావు విచారణానంతరము తిరిగి ఈనెల 17 వ తేదీకి వాయిదా వేయబడినది. పిటీషనరు వైపునుండి శ్రీ బేతి శేషవరెడ్డి రెస్పాండెంటు వైపునుండి శ్రీయుతులు అల్లూరి వెంకటేశ్వర్లు, కె. రాజేశ్వరరావులు పనిచేశారు.

మెర్చంట్ కల్వమార్యనారాయణ

ఉప్పుగంజ్ అండ్ కమీషన్ ఏజంటు

ఫోన్ నెం. 4412

హైదరాబాద్, జులై 14

(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)	
పాలకుర్రులు బియ్యం	55-00 68 50
గుజ్జులు	61-00 62-00
నెం. 10 నెంబర్లు	58-00 68 00
దొడ్డుబియ్యం	50-00 58.00
గర్కలు	52-00 54.00
వానకాలాలు	57-00 62-00
అంగారు తీగెలు	64.00 67.00
గొట్టెబియ్యం	42-00 47-00
34 నెంబర్లు	65-00 67.00
ఎన్.టి.కె. బియ్యం	64-00 65-00
కొత్తహాంబర్లు	68.00 78-00
పాతహాంబర్లు	
కుమ్మ బియ్యం	59-00 61-00
పచ్చజొన్నలు	39-50 41-50
తెల్లజొన్నలు	40-00 48 50
తెల్లజొన్నలు	47-00 51-00
పసుపు	185-00 170-00
కందులు పెద్దవి	52-00 55.50
కందులు చిన్నవి	48-00 52.25
మినుములు	74-00 79-50
[illegible]	35-00 48-00
తలనలు	45-00 49-00
శెల్లం	39 50 81-50
	50-00 60-00
మిరపకాయలు	142-00 221-00
తెల్లజీలకర్రు	72-00 105-00
ఇముబాలు	12-50 17-75
ధనియాలు	[illegible]
నువులు	56-00 59-00
ఇలాతిపల్కు పెద్దది	102-00 104-00
ఇలాతిపల్కు నం. 1 & 2	74.00 82-00
లన్వి గోధుమలు	64-00 78-00
శర్బతి గోధుమలు	50.00 61.00
పత్రిగడలు	85-00 89-00
కందిపప్పు పెద్దది	72-00 74-00
కందిపప్పుచిన్నది	66-00 69-00
పెసరపప్పు	52-00 57-00
మినుపపప్పు	106-00 107-00
పెసరపప్పు	68-00 70-00
పల్కునూనె 10 కిలో	18-19 18-25
కల్నిపిండి	25-25 25-50

బ్రహ్మపుత్రానది వరదలు

పల్లచోట్ల భూమికోత, పంటచేలకు నష్టం

దిబ్రూగర్, జులై 15

జమిరా, లారౌల చుట్టుపట్లగల పల్లగ్రామాలు వరదల వల్ల దెబ్బతిన్నాయి. ఇచ్చట అరుచదరపుమైళ్ళ పరిసారు ప్రాంతము పేద్యానికి అయోగ్యముగా మారిపోయింది. గడచిన ఐదురోజులలో బ్రహ్మపుత్రానది నీరు ప్రమాద స్థాయికి రెండున్నర అడుగులు తగ్గిపోయింది. నాగఖేలియా వద్ద ఈనది చాలా భూమిని కోసివేసింది. నాగఖేలియా- దిబ్రూగర్ రోడ్డు గండిపడింది. తేయాకు తోటల భూమి గూడా ఈ నదివరదల వల్ల కోతపడుతున్నది.

సంయుక్త రజతోత్సవం

24-7-62 మంగళవారము నాడు హైదరాబాద్-కమల్ టాకీస్‌లో జరుగనున్నది.

నేడే చూడండి!

బాబూ మూవీస్ వారి.

మంచి మనసులు

నిర్మాత:- సి. సుందరం.

దర్శకుడు:

ఆదుర్తి సుబ్బారావు,

తా: నాగేశ్వరరావు, సావిత్రి, యస్. వి. రంగారావు, సూర్యకాంతం.

కమల్ రాజేశ్వర్

హైదరాబాద్ నిజాంబాబాద్

ఆటలు: 6-00, 9-30.

—శ్రీ ఫిలిమ్స్ విడుదల.

కేరళలోని సముద్రపు [illegible]

[illegible] తేయాకు తోటలు

[illegible] వరకూ [illegible] రైల్వేలు, [illegible] తర్వాత, నదులు [illegible] కోసం ఎక్కువగా వ్యయపర్చిన [illegible] పథకము తో దేశీయ జల ప్రముఖపాత్ర [illegible] ప్రస్తుతానికి జలమార్గాల [illegible] రోడ్లు అభివృద్ధి [illegible] ముఖ్యమయి [illegible] నీరు ఇరిగేషన్ [illegible] వినియోగం [illegible] జలాల [illegible] గోదావరి, మార్గాల [illegible] కాలువల్ల, బకింగ్ హామ్ కాలువల్ల [illegible] నదీ కాలువలు. [illegible]

తొలి పంచవర్ష ప్రణాళికా కాలంలో దేశీయ జలమార్గాల అభివృద్ధి గంగా-బ్రహ్మపుత్ర జల మార్గాల సంయుక్తబోర్డు 1962 మార్చిలో వెలకొల్పబడింది. ఉత్తర ప్రదేశ్, బీహారు, పశ్చిమ బెంగాల్, అస్సాం రాష్ట్రాలకు త్వాలు కేంద్ర ప్రభుత్వం సమష్టిగా ఆ బోర్డును వెలకొల్పాయి.

గంగా-బ్రహ్మపుత్ర ప్రాంతములో జలమార్గాలద్వారా రవాణాను అభివృద్ధిచేయడానికి, తక్కువలోతు జలమార్గాలలో ఆధునిక పడవలను నడపడానికి సమూనా పథకాల నిర్వహణలకు సంబంధించిన కార్యక్రమాల సమన్వయ బాధ్యత ఈ బోర్డుది.

ద్వితీయ ప్రణాళిక కాలములో అస్సాంనుంచి దేశములోని యితర [illegible] కలాపాలను [illegible] నిర్వహించడం [illegible] కంపెనీలకు [illegible] స్టీమర్ కంపెనీలకు [illegible] గ్రాంట్లు గాక కేరళలోని [illegible] పథకానికూడా [illegible] నుంచి ప్రాతెక్కు అమలుపరచ చేయడానికి [illegible] నుంచి ఎన్నికు [illegible] మధ్యగల మోటారు పడవల సర్వీసును ప్రయివేటువ్యక్తులనుంచి తీసుకోడానికి కేరళ ప్రభుత్వం 1953లో ఒక కార్పొరేషన్ వెలకొల్పారు. ఆంధ్రప్రదేశ్, మద్రాసు రాష్ట్రాలలోని బకింగ్‌హామ్ కాలువను లోతుచేయడానికికూడ అవకాశం కల్పించారు.

తృతీయ ప్రణాళిక కాలములో జాయింటు స్టీమర్ కంపెనీలకు ఋణ సహాయంచేస్తారు. పాండూ నదీరేవు డి. వి. సి. కాలువ తాలూకు నిర్మాణాలు పూర్తిచేయవలసి వున్నది.

వచ్చేఇరువత్సరాలలో ఆనులు జరిగే పథకాలలో యీ క్రిందివి కూడ వున్నాయి. సుందరవనాలలో గంగా-బ్రహ్మపుత్రబోర్డు నిర్వహించేసమూనా పథకం, దేశీయ జలమార్గాలకు సంబంధించిన విషయాలలో సలహా లివ్వడానికి కేంద్ర సంస్థ స్థాపన, శిక్షణ సంస్థల స్థాపన.

దేశీయ జలమార్గాల అభివృద్ధికి రు. 6.3 కోట్ల వ్యయంగల పథకాలు తృతీయ ప్రణాళికలో చేర్చబడ్డాయి.

6 వ సారి వారం!

ప్రకాష్ పిక్చర్స్:

హరియాలీ-ఔర్-రాస్తా

తా: మాలాసిన్హా, మనోజ్‌కుమార్, శశికళ, హెలెన్, ఓంప్రకాష్.

బసంత్ హైదరాబాద్ ఫోన్: 34472

ఆటలు: 3-15, 6-15, 9-30.

—ఫేమస్ పిక్చర్స్ రిలీజ్.

మావద్ద దొరకుగ్రంథములు

విఖ్యాత కవీశ్వరుడు, రాజకీయవేత్త, భక్తాగ్రేసరుడు

శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్య విరచిత

"గోవింద రామాయణము" నిర్వచనకావ్యము

ఎల్లరు చదివి ఆనందింపగల మృదు మధుర శైలి, భక్తిరసము

(1) గోవిందరామాయణము సీతాకళ్యాణము (బాలకాండ) (డెమ్మీసైజు 187 పేజీలు) } రూ. 3 మాత్రమే

(2) గోవిందరామాయణము సీతావియోగము (ఉత్తరకాండ) (డెమ్మీసైజు 129 పేజీలు) } రూ. 3 మాత్రమే

భవానీ భట్టాచార్య విరచిత

(3) సోమెనీ హంగర్సు- నవల (తెలుగు అనువాదము) డెమ్మీసైజు 311 పేజీలు (పోస్టేజీవేరే) } రూ. 2-00

చైతన్యవంతమైన మహాయుద్ధంలో తెలుగువారి సాంఘిక జీవితానికి ప్రతిబింబం

శ్రీ పోరంకి దక్షిణామూర్తి: (నవల) నివేదన } రూ. 2-00

మేనేజరు,

గోలకొండ పత్రిక

అసీర్‌బాగ్‌రోడ్, హైదరాబాద్.

ప్రకటన

ఇందుమూలమున యావన్మందికి తెలియచేయడమేమనగా కరీంనగరం జిల్లా యొక్క కల్లు, సారాయి, విదేశీ సారాయి మరియు డిసేచర్డు స్పిరిట్ దుకాణములు 1962-63 సంవత్సరం కొరకు యీ క్రింద నుదాహరించిన స్థలములయందు జిల్లా కలెక్టరుగారి యాజమాన్యమున వేలము చేయబడును. దుకాణములు తీసుకోదలచినవారు మొహత్మీము అక్కారి కరీంనగరం కార్యాలయమునుండి వివరములు పొందవచ్చును.

వరుస సంఖ్య	వేలము వేయబడు స్థలము	తేది	వేలము వేయబడు దుకాణముల వివరములు.
1.	తిరందాజు టాకీసు కరీం నగరం	30-7-1962 10 గంటల నుండి 5½ గంటలవరకు	తాలూకా కరీంనగరం మరియు సుల్తానాబాదు కల్లు దుకాణములు.
2.	డిటో	31-7-1962 డిటో	తాలూకా హుజూరాబాద్ నిరసిల్ల మరియు మంథెని తాలూక కల్లు దుకాణములు మరియు తా. కరీంనగరం మరియు సుల్తానాబాదు మిగిలిన దుకాణములు.
3.	డిటో	1-8-1962 డిటో	పైనుదాహరించిన తాలూకాలోని మిగిలిపోయిన దుకాణములు మరియు సారాయి దుకాణములు.
4.	డిటో	2-8-1962 డిటో	మిగిలిన కల్లు, సారాయి దుకాణములు మరియు విదేశీ సారాయి డిసేచర్డు స్పిరిట్ దుకాణముల హక్కులు.
5.	లక్ష్మి టాకీసు జగిత్యాల	4-8-1962 5-8-1962 డిటో	జగిత్యాల మరియు మెట్టపల్లి తాలూకా కల్లుసారాయి మరియు విదేశీ సారాయి దుకాణముల హక్కులు.

సం.

9-7-1962

అక్కారి, కరీంనగరం జిల్లా

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం, సికింద్రాబాద్ డివిజన్

చిట్ టెండర్ నోటీస్

నెం. 64/62/3669/EAC

తేది 19-7-62

వ. నెం.	పని పేరు	కంట్రాక్టు మొత్తం	ధరావతు పైకము	పూర్తి చేయవలసిన గడువు	టెండర్ డాక్యుమెంట్ ఖరీదు	టెండర్ డాక్యుమెంటుకు దరఖాస్తును అందజేయవలసిన తేది	టెండర్ డాక్యుమెంట్లు ఇచ్చే తేది
(1)	రామ్‌గోపాల్ పేటలోని "ఎ" టైప్ బ్లాకుల నిర్వహణ.	8,850-00	200-00	2½ మాసములు	5-00	17-7-1962	19-7-1962
(2)	వైదిక్‌నగర్ లోని మున్సిపల్ మార్కెట్ ఎదుట పాయిఖానాల నిర్మాణం.	7,100-00	170-00	2½ మాసములు	6.50	,, ,,	,, ,,

నోటు: (1) అడిషనల్ కమీషనర్ తరపున అడిషనల్ సిటీ ఇంజనీర్‌చే టెండర్లు 21-7-1962 మధ్యాహ్నం 1-00 గం॥ వరకు అంగీకరించి అదేరోజు సా॥ 2-00 గం॥ తెరువబడును.

(2) "ఎ" షెడ్యూలుతో టెండరు ఫారములను యీ కార్యాలయమునుండి 19-7-1962 సా॥ 2-00 నుండి 5-00 గం॥ మధ్యన పై పట్టిక 6 వ కాలములో చూపబడిన మొత్తము చెల్లించి పొందవచ్చును

(3) ఏ పరిస్థితులలోను యీ పైకం వాపసు యివ్వబడదు.

(4) యీ పైకమును హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ డివిజన్ మున్సిపల్ లైబ్రరీలో నగదు చెల్లించవలెను.

(5) ఇంతదుముందు అందజేయనియెడల టెండరువెంట ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్‌ను జతపరుచవలెను.

(6) మద్రాసు డిటెయిల్డు స్టాండర్డ్ స్పెసిఫికేషన్ ప్రకారం పని నిర్వహించవలెను.

అడిషనల్ సిటీ ఇంజనీర్

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ డివిజన్

...త్తర వారం
... వారి:
...ర్ కథ

... రామారావు, సావిత్రి, ... రావు, ఎ. మున, ... రావు, విజయలక్ష్మి, ... సూర్యకాంతం.
... తలు:
... చక్రపాణి
... కత్వం:
... రావు బి. ఏ.
... - హైద్రాబాద్
... కార్ - సికింద్రాబాద్
... 45, 6-00, 9-50.

తెలుగు భాషాభివృద్ధి

మేడ్చెల్ హైస్కూలులో సెమినార్

సికింద్రాబాదు, జులై 15

జులై 12న మేడ్చెల్ ఉన్నతపాఠశాలలో ఉస్మానియా విశ్వవిద్యాలయం కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ ఆధ్వర్యమున ఉన్నత పాఠశాల ద్వారా తెలుగు భాషాభివృద్ధిపై ఒక సెమినార్ యేర్పాటు చేయబడినది. ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రాజిరెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు ఇందులో పాల్గొన్నారు. కడపట ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ కోఆర్డినేటర్ తెలుగుభాషకు విద్యా ప్రమాణాలను మెరుగు పరచుటలో గల ప్రాముఖ్యమును వివరించారు. రాత్రిప్రాథమిక శిక్షణాలయము కమ్యూనిటీ హాలులో జేవీక్ విద్యా చిత్రములను తెరపై ప్రదర్శించివారు. మేడ్చెల్ ప్రాథమిక శిక్షణాలయములనువిధి కార్యక్రమములను పాఠశాల ఉపవ్యాసకులు శ్రీ ఎస్- వి. వి రాఘవాచారి ఫొటోగ్రఫీ, శ్రీ కె. రామారావు ఎడిటింగ్, శ్రీ సైయాబ్దిన్ సాంకేతిక సహాయము, శ్రీ కె. ఆర్. మూర్తి, దృశ్యముల సెట్టింగు ద్వారా సమగ్రకార్యి ఎఫ్యుకేషనల్ రిపెర్సొసైటీద్వారా ప్రొడ్యూస్‌చేసినారు సొసైటి కార్యదర్శి శ్రీ సి. హెచ్-గురువారావు తమ వ్యాఖ్యనిచ్చారు.

...

బషీరాబాదు బేసికు శిక్షణాలయం

మేడ్చెల్‌కు తరలించుటపై తీవ్ర అసంతృప్తి

(స్వ. వి.)

తాండూరు, జులై 15

బషీరాబాద్ బేసిక్ శిక్షణాలయమును మేడ్చెల్‌కు తరలించుటకు విద్యాశాఖ నిర్ణయించుటపై ఇచట ప్రజలలో తీవ్ర అసంతృప్తి ప్రబలియున్నది. నేటి ఉపాధ్యాయులకొరత దృష్ట్యా ఇతర జిల్లాలలో మూడు శిక్షణాలయములు ఏర్పాటయి యుండగా, మిక్కిలి వెనుకబడి యున్న హైదరాబాదు జిల్లాలో ఇట్టి చర్య తీసికొనుట ప్రజలలో నిరుత్సాహమును కలిగించుచున్నది ఎందుకనగా, కొడంగల్ తాలూకాలో శిక్షణ ఒక ప్రముఖపాత్రుడు సుమారు 10 ఎకరములు బేసిక్ ట్రెయినింగ్ పాఠశాలకై విరాళము ఇచ్చియుండగ, పబ్లిక్ వర్క్సుశాఖ అధికారులు తక్కరీఖ్ చేయకుండగనే భవనములు కూలిపోనున్నవని రిపోర్టు అధారముగ మేడ్చెల్‌కు తరలించుటను ప్రజలు వ్యతిరేకించుచున్నారు.

ఉపాధ్యాయ ఎం. ఎల్. సి. ల సంయుక్త ప్రకటన

తాండూరు సమితిలోని బషీరాబాదు బేసిక్ ట్రెయినింగ్ పాఠశాలను మేడ్చెల్‌కు మార్చుటకు విద్యాశాఖ చేసిన నిర్ణయాన్ని విమర్శిస్తూ రాష్ట్ర శాసన మండలి సభ్యులు శ్రీ రాఘవాచారి, శ్రీ పోల్సాని నరసింగరావుగారలు యీ క్రింది సంయుక్త పత్రికా ప్రకటన గావించుచున్నారు.

"ఎనభై కొరత శాఖలపై హైదరాబాదు జిల్లాలోని బషీరాబాదు బేసిక్ ట్రెయినింగ్ పాఠశాలను మేడ్చెల్‌కు తరలించుట విద్యాశాఖ దృష్టిలో ఆరోగ్యకరమైనదా? ఉపాధ్యాయులు ఉండవచ్చును కాని మిక్కిలి సంతృప్తికరముగ ఉపన్యాసస్థాయిని నిర్వహింపబడుచున్న మేడ్చెల్ పాఠశాలలో బషీరాబాదు పాఠశాలను విలీనము చేయుటకు మాకు తగు కారణములు విదితమగుటలేదు. వసతి లోపము కారణాలవల్ల గత్యంతరము లేక బషీరాబాదు పాఠశాలను మేడ్చెల్‌కు తరలించవలసిన, ఆ పాఠశాల శాశ్వతాలికముగ వేరుగ నిర్వహింపబడవలసినదని ప్రభుత్వానికి మా సూచన. ఈలోపుగ బషీరాబాదులో 10 ఎకరములు విశాల మివ్వబడిన చోట క్రొత్త భవనములు ప్రభుత్వము నిర్మింపచేసి సమర్థవంతమైనశిక్షణ ప్రమాణముల దృష్ట్యా, మేడ్చెల్‌లోని పాఠశాలలో ఎట్టి పరిస్థితులలోను విలీనం చేయకూడదని మాభిప్రాయము. జిల్లాలోని పేర్వేరు ప్రాంతముల వారికి సౌకర్యము కలిగించేటట్లు యీ రెండు ట్రెయినింగు పాఠశాలలు వేర్వేరు ప్రదేశములో నుండాలని సూచన. శాశ్వతాలికముగ బషీరాబాదు పాఠశాలను మేడ్చెల్‌కు తరలించుట తప్పనిసరి అయిన, రెండు ప్రదేశముల పాఠశాలలు వేర్వేరుగ నిర్వహింపబడేటట్లు విద్యాశాఖమంత్రి విద్యాశాఖ డైరెక్టరు తగు చర్యలు తీసికొనగలరని మా విజ్ఞప్తి.

...

పాక్ శాసనసభలో ప్రతిపక్షాల వాకౌట్

రాజకీయపార్టీలబిల్లు ఆమోద సందర్భంగా

రావల్పిండి, జులై 15

పాకిస్తాన్ జాతీయ శాసనసభలో రాజకీయపార్టీలకు సంబంధించినబిల్లును ఆమోదింప చేయుటకై నిన్న ఓటుకు పెట్టబడినప్పుడు ఈ బిల్లును వ్యతిరేకించే ప్రతిపక్షాల సభ్యులు వాకౌట్ జరిపారు.

వాకౌట్ జరిపిన ప్రతిపక్ష సభ్యుల ప్రతినిధి ఫరీద్ అహ్మద్ పాకిస్తాన్ రాజ్యాంగము మరియు నియమ నిబంధనల అనుసరించి తాము ప్రతిఘటించగలిగినంతగా ఈ బిల్లును ప్రతిఘటించామని తెలిపారు. తాము ఈబిల్లు ఆమోదింపబడుతుంటే ప్రేక్షకులుగా చూడదలచక వాకౌట్ జరిపామన్నారు.

వారం రోజులపాటు తీవ్రచర్చ జరిగిన మీదట ఈబిల్లు నిన్న పాకిస్తాన్ జాతీయ శాసనసభ ఆమోదాన్ని పొందింది. దీన్ని అనుసరించి మార్షల్ లా ప్రభుత్వము మూడు సంవత్సరాల తొమ్మిది మాసాల క్రితం నిషేధించిన రాజకీయపార్టీలు తిరిగి స్థాపించవచ్చును.

...

శ్రీ రుద్రవరం రాజారాం

ఆచార్యుల మృతికి సంతాప ప్రకటన

సికింద్రాబాదు, జులై 15

ప్రముఖ శిల్పి శ్రీ రుద్రవరం రాజారాం ఆచారి మృతికి సంతాపం తెలుపుతూ సికింద్రాబాదు మహాసభ సభ్యులు యిటీవల సంతాప తీర్మానం చేశారు. ఈ సందర్భములో జరిగిన సమావేశానికి శ్రీ శేరుపల్లి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు.

నగర వార్తలు

ధర్మవంత్ పాఠశాల ఉపాధ్యాయ సంఘ నూతన కార్యవర్గం

ధర్మవంత్ హిందీ హాయ్యర్ సెకండరీ (మల్టిపర్‌పస్) స్కూలు 1952 సంవత్సరపు టిరర్సు యూనియన్ మే నేజింగ్ కమిటీ తమ నూతన కార్యవర్గాన్ని ఈ క్రింది విధముగా ఎన్నుకుంది.

ప్రసిడెంటు: శ్రీ వి. అయ్యంగార్ హోనరరీ సెక్రటరీ: శ్రీ రామావతార్ శర్మ జాయింట్ సెక్రెటరీ: శ్రీ మహమ్మద్ అఫ్‌జల్. మెంబర్లు శ్రీ యల: జి ఎస్. మూర్తి. శ్రీ జి గోపాల కృష్ణ శర్మ. శ్రీ బాపూరావ్ జాధవ్

ఉస్మానియా వైద్యకళాశాల నూతన భవనాల ప్రారంభం

హైద్రాబాద్, కెనెడ్సీలోని ఉస్మానియా వైద్యకళాశాల నూతన భవనాలకు భారత రాష్ట్రపతి డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ జులై 27వ తేదీ ఉ. 9-30 గంటలకు ప్రారంభోత్సవం చేస్తారు.

హిమోగ్లోబిన్ అభివృద్ధికి తామ్రయోగం

జీవరసాయనిక శాస్త్రజుల పరిశోధనలు

న్యూఢిల్లీ, జులై 15

[illegible] పాలి[illegible] ఉంటున్నాడు" అన్నది ఒకతల్లి డాక్టరుతో. డాక్టర్ ఆ బాలుణ్ణి పూర్తిగా పరీక్షించాడు. బాలుడు రక్తహీనతతో బాధపడుతున్నట్లు తెలిసింది.

మంచి పోషకాహారం తింటున్న బాలకుకూడా ఒక్కొక్కప్పుడు యెందుకీవ్యాధి వస్తుంది? దానికి చికిత్సచేయటం యెలాగు?

ఉత్బెకిస్తాన్‌కు చెందిన సమర్కండ్ వైద్యపరిశోధనా సంస్థ జీవరసాయనిక శాస్త్రజ్ఞులు ఆహారములోని సూక్ష్మ మూలకాల గురించి పరిశోధనలు జరుపుతున్నారు.

పసిపాపలకు ముఖ్య ఆహారమయిన పాలలో తామ్రం, కోబాల్టు మెంగనీస్ మొదలయిన లోహాలు అవసర మంత[illegible] ఉండవని వారి పరిశోధనలవల్ల తేలింది.

ముఖ్యంగా తామ్రం(రాగి)మానవ శరీరానికి చాలాఅవసరం. మన ఆహారములో రాగి సూక్ష్మ పరిమాణంలో ఉన్నట్లయితే హిమోగ్లోబిన్‌లో ముఖ్యభాగమయిన ఇనుము యొక్క పేంద్రియ లవణాలను చేకూర్చుటకిది తోడ్పడుతుంది.

సమర్కండ్ హాస్పిటల్‌లో రక్తహీనత రోగులకు 2-3న్నర మిల్లిగ్రాముల రాగి కలపబడిన పాలు ఇవ్వబడుతున్నాయి. ఇలాంటిపాలు తాగిన రోగుల రక్తంలో హిమోగ్లోబిన్ త్వరితగతిని యేర్పడుతున్నది.

...

వరంగల్లులో అభినందన సభ

హనుమకొండ, జులై 14

శ్రీ పోల్సాని నరసింగరావు ఎన్నిక ప్రకటింపబడగానే 10వ తేదీన హనుమకొండ బహుళార్థ సాధకోన్నత పాఠశాలలో హనుమకొండ పెద్దకు అధ్యక్షులు శ్రీ ప్రకాశరావు అధ్యక్షతను బ్రహ్మాండమైన అభినందనసభ జరిగినది. ఈ సభలో లష్కర్ బజార్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రంగయ్య నాయుడు మల్టిపర్పస్ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ టి.వి. నారాయణ, సంఘప్రధాన కార్యదర్శి శ్రీ వామనరావుఅంజుట్గి, కరీంనగర్ పరిషద్ సంఘాధ్యక్షులు శ్రీ ఈ.వి. రత్నయ్య, వరంగల్ పరిషద్ సంఘ కార్యదర్శి శ్రీ రాధాకృష్ణ, కార్యనిర్వాహకవర్గ సభ్యులు శ్రీ యం. సత్యనారాయణరావు యితరులు అభినందన ప్రసంగాలు చేశారు.

11వ తేదీన మహబూబ్‌నగరులో జరిగిన సభలో శ్రీ రామాచారి పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ యం. కిషన్ రావు బి.డి.ఓ. శ్రీనారాయణస్వామి, యూనియన్ కార్యకర్తలు మాట్లాడారు.

...

భూగర్భంలో 45వ అణ్వస్త్ర ప్రయోగం

వాషింగ్టన్, జులై 15

అమెరికా నిన్న మరొక అణ్వస్త్రమును నెవాడాలో ప్రయోగించింది. నెవాడాలో భూగర్భ పరీక్షల వారం భించినప్పటినుండి నిన్నటి ప్రయోగ 45వదని అణుశక్తి కమిషన్ ప్రకటించింది.

మాస్కో-హవానాల మధ్య రేడియో టెలిఫోన్ సంబంధం

లండన్, జులై 15

మాస్కో-హవానాల మధ్య నేరుగా రేడియో టెలిఫోన్ సంబంధం నిన్నటి నుండి ప్రారంభింపబడింది.

బ్రిటన్‌లోని కామన్వెల్త్ దేశాలవారి విరామకాల అభిరుచులు

లండన్, జులై 15

కామన్వెల్తు బిడ్డాండుదేశాలనుండి బ్రిటన్‌కు వలసవచ్చిన వారి అభిరుచుల నివేదిక ప్రకారం భారతీయులు పాకిస్తానీయులు విరామ సమయాన్ని అందరికన్నా అధికముగా సినిమా చూచుట ద్వారా గడుపుచున్నారని తేలింది.

భారతీయులు 96 శాతం పాకిస్తానీయులు 90 శాతం సినిమాలు చూచి విరామ సమయాన్ని గడుపుచున్నారని, ఆస్ట్రేలియా వారు 80 శాతం, న్యూజీలాండు వారు 25 శాతం థియేటర్లకు వెళ్ళి పొద్దుగడుపుచున్నారని నివేదికలో పేర్కొనబడినది.

పాకిస్తానీయులు 80 శాతం, భారతీయులు 18 శాతం, వెస్టిండీస్ వారు 16 శాతం, ఇండియన్ వారు 15 శాతం విరామసమయాన్ని వృథాగా గడుపుచున్నారట.

గతవేసవిలో ఒకసర్వేపార్టీ బ్రిటన్‌లోని వివిధ భాగాలలో నివసిస్తున్న కామన్వెల్తు దేశాలు, బిడ్డాండుప్రజలు విరామసమయాన్ని [illegible] గడుపుతున్నదీ తెలుసుకొనుటకు నేడు ప్రకటించింది. వారిలో 81 శాతం క్రీడాభిరుచి [illegible] బిడ్డాండ్‌వారు [illegible] శాతం గుడు మ సమయాన్ని తాగుడులో గడుపుతారు.

స్త్రీలయెడ అందరికన్నా అధికముగా అభిరుచి సైప్రస్ వారికుంది. 22 శాతం సైప్రస్‌వారు విరామ సమయాన్ని స్త్రీలతో గడుపుతారు. ఇట్టి అభిరుచిలో ద్వితీయస్థానంమ్యాలీలాండువారిది. వీరిది 8 శాతం మాత్రమే. భారత, పాకిస్తానీయులలో ఒకే ఒక శాతంమంది స్త్రీలయందు అభిరుచిగల్గి ఉన్నారట.

న్యూజీలాండు వారిలో 40 శాతం మంది క్రీడావినోదం ముఖ్య అభిరుచిగా కలిగిఉన్నారని నివేదికలో తెలుపబడింది.

ఇంద్రావతినది పరవళ్లు

జగదల్‌పూర్, జులై 15

జగదల్‌పూర్ ఆ పక్కనే ప్రాంతాలలో అధికవర్షాలు కురిసినందువల్ల ఇంద్రావతినది పొంగువారి ప్రవహిస్తున్నది. వరదనీళ్ళు జగదల్‌పూర్‌ను చుట్టివేసి నేటికి నాలుగు రోజులు. యీ పట్టణానికి మిగతా దేశముతో సంబంధంలేకుండా అయింది. రెండు బ్రిడ్జిలు గూడా వరదనీళ్ళు పూర్తిగా ముంచివేశాయి. టెలిగ్రాఫ్ సంబంధాలకు గూడా అంతరాయం వాటిల్లింది.

.....

"బాపూ" చిత్రకళాప్రదర్శనము

హైద్రాబాద్, జులై 15

విద్యానగర్ లోని "పెన్ పాయింట్ స్టూడియో" వారు ప్రఖ్యాత చిత్రకారులు శ్రీ బాపూ, (రేఖా, రేమ, రంగా) చిత్రకళా ప్రదర్శనాన్ని వెంకటరామారెడ్డి మహిళా కళాశాలలో 22 ఆదివారం వారు ప్రదర్శించబోతున్నారు. మాజీ గవర్నరు శ్రీ బూర్గుల రామకృష్ణారావు ప్రదర్శనాన్ని ప్రారంభించి సభకు అధ్యక్షత వహిస్తారు. ప్రదర్శనం ప్రొద్దున 9 గంటల నుండి సాయంత్రం 7 గంటల దాకా వుంటుంది. శ్రీ శంకర్ చిత్రాలు ప్రదర్శింపబడుతాయి. సాయంత్రం 7 గంటల నుండి "పృథ్వి రాజ్" (రాణీ సంయుక్త) అను చారిత్రాత్మక నాటకం ఆహూతుల సమక్షంలో అక్కడ ప్రదర్శించబడుతుంది

హరిజన సేవక సంఘం ఏర్పాటు

హైద్రాబాద్, జులై 15

పురానాపూల్ నమీప మున నగల ఇమాంపురమునందు ఈవేళ "హరిజన సేవక సంఘము" ఏర్పరచబడినది. దానికి అధ్యక్షులుగా శ్రీ ఎన్నెల బాలయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీ మదిరే బాలరాజు, కార్యదర్శిగా శ్రీ మదిరే అంజయ్య, ఉపకార్యదర్శిగా శ్రీ నరహరి, కోశాధ్యక్షులుగా శ్రీ బాగ మంకయ్య ఎన్నుకోబడినారు.

...

వెనుకబడిన దేశాలకు ఆర్థిక సహాయం

ఈజిప్టు ప్రభుత్వ ప్రతిపాదన

కైరో, జులై 15

కైరోలో ఈమధ్య జరిగిన ఆసియా ఆఫ్రికా లాటిన్ అమెరికా దేశాల ఆర్థికసభ ఈ దేశాలకు వలసిన ఆర్థిక సాంకేతిక సహాయాల ఏకీకృతంచేయడానికై ఒక ప్రాంతీయ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఐక్యఅరబ్ రిపబ్లిక్ గతరాత్రి సూచించింది.

బెంగుళూరు రేస్ కోర్సులో ప్రమాదం

ఆస్బెస్టాస్ రేకులు విరిగి 14 గురికి గాయాలు

బెంగుళూరు, జులై 15

ఈ సాయంత్రం బెంగుళూరు రేస్ కోర్సులో జరిగిన ప్రమాదమందు 14 గురు గాయపడ్డారు.

మహారాజా గోల్డు కప్ ఇవెంట్‌ను వీక్షించడానికి ప్రేక్షకులుతూ సిమెంట్ ఆస్బెస్టాస్ రేకులమీద నిలబడిన జనం ఆ రేకులు విరిగిపోవడంతో 15 అడుగుల క్రిందకు పడిపోయారు. తీవ్రంగా గాయపడిన 7 గురిని ఆసుపత్రిలో చేర్చుకున్నారు.

పుటలనుబట్టి ధరల నిర్ణయించడమే చాలదు

కేంద్ర సమాచార బ్రాడ్‌కాస్టింగ్ శాఖ మంత్రి అభిప్రాయం

పూనా, జులై 15

పుటలబట్టి పత్రికలవెల నిర్ణయించడం సంతమాత్రానికే కాకుండా పత్రికల సమస్యలు పరిష్కృతం కాలేదని కేంద్ర సమాచార బ్రాడ్‌కాస్టింగ్ శాఖ మంత్రి డా॥ బి గోపాలరెడ్డి నిన్న ఇక్కడ తెలిపారు.

[illegible] సందర్భంగా తమ గౌరవార్థం ఏర్పాటు చేసిన కార్యక్రమములో పాల్గొంటూ అఖిల భారత భాషా వార్తా పత్రికలసంఘం నిర్దుష్టమయిన పత్రికాపరవలచేస్తేనే ప్రభుత్వంవానిపై తగునిర్ణయాల తీసుకొని తోడ్పడటం సాధ్యంకాగలదన్నారు డా॥ గోపాలరెడ్డి. చిన్న పత్రికలకు తగు మ్యూస్ ప్రింటు అందేలా కాను తోడ్పడగలమని ఇంగ్లీషుపత్రికలతోపాటు భాషా పత్రికలకు గూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రకటనలు సమానముగా లభించేలా కృషి చేయగలమని తెలిపారు.

ఆల్జీరియా నాయకత్వములో ఐక్యతాసాధన

ప్రెసిడెంటు నాసర్ కృషి

కైరో, జులై 15

[illegible] నాయకత్వంలోవచ్చిన పొరుపుల వివాదాలు ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షులు నాసర్ కొనసాగిస్తున్నారు. ఆల్జీరియా తాత్కాలిక ప్రధాని యూసుఫ్ కెస్‌కెదా ఉప ప్రధాని అహ్మద్ కెస్‌కెతాకు విభేదాల మానవ [illegible] గా మరొకమారు నాసర్ వి[illegible] చేశారు. ఆల్జీరియా జాతీయ ప్రభుత్వానాలు మరియు ఐక్యత కొరకు తుఇరువురునాయకులు పరస్పరం కావాలన్నారు.

అయితే నాసర్ కృషి ఫలిస్తున్నట్లుగా లేదు. కెస్‌కెదా—కెస్‌కెదాల విభేదాలు రోజురోజుకూ తీవ్రమవుతున్నవి.

ప్రకటన

లోకల్ లైబ్రరీ అథారిటీ మహబూబ్‌నగరం

సెక్రటరి లోకల్ లైబ్రరీ అథారిటీ మహబూబ్‌నగరం కార్యాలయంలో టైపుతోకూడిన క్లర్కు స్థానమునకై మెట్రిక్ లేక సమానము పరీక్షలో ఉత్తీర్ణత ఇంక టైపు యోగ్యతగలవారు అభ్యర్థులుండి అప్లికేషనులు కోరబడుచున్నవి.

అభ్యర్థులు తమ అప్లికేషనులు తమ సర్టిఫికెట్ల (Attested copies)తో క్రింద వ్రాయబడిన విలాసమునకు 21 జులై 1952 సాయంత్రము 5 గంటలవరకు అందునట్లు పంపవలయును.

అభ్యర్థులు పైన వ్రాయబడిన కార్యాలయమునకు తేది (28) జులై 1952 ఉ॥ 11-30 గం॥ వరకు తమ సర్టిఫికెట్లు (Original)తోపాటు చేరవలయును.

సెక్రటరి

లోకల్ లైబ్రరీ అథారిటీ, మహబూబ్‌నగరం

8 వ సంయుక్త వారము

నవశక్తి ఫిలిమ్స్ వారి:

కలిమిలేములు

నిర్మాత: కె. జయదేవ్. దర్శకుడు: జి. రామినీడు. రచయిత: టి. గోపీచంద్.

తా॥ వాగేశ్వరరావు, కృష్ణకుమారి, గుమ్మడి, జి. వరలక్ష్మి, రమణారెడ్డి, బాలసరస్వతి, ధూళిపాళ్ళ, పద్మనాభం.

నర్తకి "మిస్ ముంతాజ్"

సాగర్ (హైద్రాబాద్) ఆటలు: 2-30, 6-00, 9-30.

అజంతా (సికింద్రాబాద్) ఆటలు: 3-00, 6-30, 9-30.

ఇంకా లక్ష్మి వరంగల్ ప్రభాత్ ఖమ్మంమెట్టు —వాణి రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

పద్మశ్రీ: అశోక్ కుమార్ చే నటించబడినది మరియు జయశ్రీ గాడ్‌కర్

ఉమా కాంత్:

ప్రయివేట్ సెక్రెటరీ

తా: ఎ. ఎస్. అన్సారి, మోహన్ శోటి, పూర్ణిమ, రాజగోపాల్, సీనర్-తెల్లి టి. ఎస్. సిద్దా.

నిర్మాత, దర్శకుడు: చందర్. సంగీతం: డి. దిలీప్.

నౌరంగ్ (పర్‌కండిమన్డు) హైద్రాబాద్. ప్రతిరోజు 3 ఆటలు: 3.30, 6.30, 9-30.

—చిత్రా డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

Edited Printed and Published by N Narotham Redd ...A. for the Golkonda Publica... Ltd Golkonda Printing Press Hyderabad (...

...రమణమూర్తి, రాజసులోచన

ఈస్టిండియా ఆటలజ్

జులై 16, 17, 18, 19 తేదీలు ప్రతిరోజు సా॥ 2-30 గం. ప్రత్యేక మ్యాట్నీలు.

జల్లారాయుడు

(తెలుగు)

తా: జగ్గయ్య, జమున, గుమ్మడి.

కమల్ టాకీస్ బాదర్‌ఘాట్ హైద్రాబాద్.

4 వ సంయుక్త వారం

గురుదత్ వారి సాంఘిక చిత్రం

సాహెబ్-బీబీ-ఔర్ గులాం

తా: మీనాకుమారి, గురుదత్, వహీదారెహమాన్, రెహమాన్, ధుమల్ మరియు మినాముంతాజ్.

జమ్‌ఖుద్ మహల్ (పూర్తిగా ఏర్‌కండిషన్డ్) హైద్రాబాద్ రోజు 3 ఆటలు: 3-00, 6-15, 9-30.

మినర్వా సికింద్రాబాద్ ఆటలు: 6-15, 9-30

మరియు లిబర్టీ- వాడేడ్ లక్ష్మి- గుల్బర్గా సంగీత్ ఫిలిమ్స్ విడుదల.

గోలకొండపత్రిక చందారేట్లు

సంవత్సరమునకు	...	రు. 27/-
అర్ధ సంవత్సరమునకు	...	రు. 14/-
మూడు నెలలకు	...	రు. 7/-
ఒక పత్రిక వెల		7 నయా పైసలు.

మూడు నెలలకు తక్కువకాలము చందా తీసుకొనబడదు.

మేనేజరు, గోలకొండ పత్రిక.